RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA,

సంపుటి: 16 | సంచిక: 49 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్, కరీంనగర్ | బుధవారం 3-6-2026 | పేజీలు: 8 | వెల: రూ. 2.00

తెలంగాణ వాణి
విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల

# ఎకానమీగా మార్చడమే లక్ష్యం

### – పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు





**హైదరాబాద్** ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన స్వప్నం అని సీఎం రేవత్ రెడ్డి తెలిపారు. స్వరాష్ట్ర అస్తిత్వం కోసం దశాబ్దాల ఉద్యమ పోరాటాలు, ఎందరో అమరుల త్యాగాల చరిత్రను స్మరిస్తూ తెలంగాణను అభివృద్ధి చేసుకుని ప్రపంచానికే గేట్‌వేగా నిలబెట్టాలన్న స్వప్నం కోసం పునరంకితమవుదామని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భద్రతా దళాల కవాతు, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు.తెలంగాణ అమరవీరుల త్యాగాలు, వారు ప్రదర్శించిన తెగువను స్మరించుకుంటున్నట్టుగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్ని రంగాల్లో ప్రగతిని సాధిస్తూ తెలంగాణ సమ్మిళిత, సమగ్రాభివృద్ధికి ప్రజాప్రభుత్వం తీసుకున్న సంకల్పం, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనలో ప్రజల అండదండలు, సహకారం ఉండాలని కోరారు. 2023 డిసెంబర్ 7న రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రతిక్షణం తెలంగాణ హితమే పరమార్థంగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, పేదరికం నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. అందుకు స్ఫూర్తిగా "పుట్టుక నీది.. చావు నీది, బతుకంతా దేశానిది" అన్న ప్రజా కవి కాళోజీ గారి మాటలను ఉటంకించారు. స్వరాష్ట్ర స్వప్నాన్ని నిజం చేసిన ఆనాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, ఆనాటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా

2లో..



## పుష్కర తెలంగాణ..

# ముష్కరుల పాలైంది

### – రేవంత్ రెడ్డి టార్గెట్‌గా కేటీఆర్ ఖతర్నాక్ పంచ్‌లు

**హైదరాబాద్** తెలంగాణ ఆవిర్భావ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. పార్టీలకతీతంగా తెలంగాణ ఆవిర్భావంనాటి పరిస్థితులు, ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలను అన్ని పార్టీలు మరోసారి గుర్తుకు తెచ్చుకున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ జెండాతో పాటు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ అడ్డగాడిద, రాష్ట్రానికి పట్టిన దరిద్రమంటూ ఫైర్ అయ్యారు. దేశమంతా ఈ కాంగ్రెస్ అనే దరిద్రాన్ని వదిలించుకుంటే, ఇక్కడ మాత్రం మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు మోస పోయారన్నారు. ఇప్పుడు నిజం తెలుసుకుని ప్రజలు బాధపడుతున్నారన్నారు. అడ్డ దారిలో గద్దెనెక్కిన అడ్డగాడిద కాంగ్రెస్ ప్రభుత్వంకు 50 శాతం టైం అయిపోయిందని కేటీఆర్ ఫైర్ అయ్యారు. అంతే కాకుండా మరికొన్ని రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డిని చూసి కూర్చున్న కుక్క కూడా లెవదంటూ పంచ్ లు వేశారు. చిక్కడ్ పల్లి లైబ్రేరికి రాకుండా చిక్కడు దొరకడు అనేలాగా రేవంత్ తప్పించుకుని తిరుగుతున్నాడన్నారు. ధాన్యం కొనుగులో ప్రభుత్వం విఫలమైందన్నారు. రైతు బంధు బంద్ అయ్యి రాహుల్ బంధు స్టార్ట్ అయ్యిందని సెటైర్లు వేశారు. పుష్కర తెలంగాణ ముష్కరుల చేతిలోకి వెళ్ళిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 2028 డిసెంబర్ లో తెలంగాణ లో కేసీఆర్ మరల ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. అంతే కాకుండా కొంత మంది కుక్కమూతి పిందెలు, అంగుష్టమాత్రులు, అల్పసంతోషులు, పైశాచీక ఆనందం పొందే వారు ఇష్టమున్న మాటలు మాట్లాడి

2లో..

## ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి

**– రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రత్యర్థులే లేరని వ్యాఖ్య**

**– బీజేపీ రైతు వ్యతిరేక పార్టీ అని విమర్శ**



**హైదరాబాద్** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్హులైన వారి ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఈ 'ఎస్ఐఆర్ మ్యాపింగ్' అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని ఆయన కోరారు. సచివాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ

2లో..

## ఈసారి మరింత

# బలంగా 'ఎల్ నినో'



**న్యూఢిల్లీ** ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపే ఎల్ నినో ఈ ఏడాది తిరిగి రానుందని, ఈసారి దాని ప్రభావం మరింత బలంగా ఉండే అవకాశం ఉందని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎమ్ఓ) హెచ్చరించింది. పసిఫిక్ మహాసముద్రంలో ఉపరితల ఉష్ణోగ్రతలు వేగంగా పెరుగుతున్నాయని, ఇది ఎల్ నినో రాకకు సంకేతమని ఐక్యరాజ్యసమితికి చెందిన ఈ ఏజెన్సీ స్పష్టం చేసింది. డబ్ల్యూఎమ్ఓ తాజా అంచనాల ప్రకారం, జూన్ నుంచి ఆగస్టు మధ్య ఎల్ నినో ఏర్పడేందుకు 80 శాతం అవకాశం ఉండగా, నవంబర్ వరకు ఇది కొనసాగేందుకు 90 శాతం ఆస్కారం ఉంది. సాధారణంగా ప్రతి రెండు నుంచి ఏడేళ్లకోసారి వచ్చే ఈ సహజసిద్ధమైన ప్రక్రియ, ప్రపంచవ్యాప్తంగా వర్షపాత సరళిని దెబ్బతీస్తుంది. కొన్ని ప్రాంతాల్లో తీవ్రమైన కరవులకు,

2లో..

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని

# మేం చెప్పడం లేదు

### – తెలంగాణ బరాబర్ మా అయ్య జాగీరే – మమ్మల్ని గెలికితే చూస్తూ ఊరుకోమన్న పొన్నం

### – పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు

**హైదరాబాద్** 'తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? ఇలాంటి బెదిరింపులకు భయపడే వ్యక్తిని నేను కాదు' అంటూ జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి పొన్నం ప్రభాకర్ కౌంటర్ ఇచ్చారు. బరాబర్ తెలంగాణ మా అయ్య జాగీరే అంటూ సమాధానం ఇచ్చారు.తెలంగాణ ప్రాంతం మా తండ్రి, తాతల జాగీరు అని చెప్పుకొచ్చారు. ప్రెస్మీట్లో తెలంగాణపై పవన్ కల్యాణ్ మరోసారి అక్కసు వెళ్లగక్కారు అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. పవన్ కల్యాణ్ తెలంగాణకు ఎప్పుడైనా మద్దతు ఇచ్చారా? అని నిలదీశారు. అమరవీరులకు ఏనాడైనా అండగా నిలిచారా? అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. పవన్ కల్యాణ్‌కు ఏపీలోనే దిక్కులేదని తెలంగాణలో ఏం చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. తెలుగు రాష్ట్రాలు ప్రాంతాలుగా విడిపోయి ప్రజలుగా కలిసి ఉండాలని కోరుకున్నాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. తెలంగాణ నవ నిర్మాణంతో పవన్ కల్యాణ్ తెలంగాణలో పీకేదేముంది అంటూ ఘాటుగా ప్రశ్నించారు. పవన్ కల్యాణ్ బీఆర్ఎస్ లేదా బీజేపీ ఎవరో ఒకరు ఎంగేజ్ చేసుకున్న ఆర్టిస్ట్ అని, ఆయనకు సరైన స్క్రిప్ట్ ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు. సినిమాల్లో ఆర్టిస్టును స్క్రీన్ టెస్ట్ చేసినట్లు

2లో..



# తృణమూల్‌లో ముసలం

### – బెంగాల్‌లో 'శివసేన తరహా' తిరుగుబాటు



**కోల్కతా** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌లో వర్గ విబేధాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ఇవి ఎంతలా అంటే ఆ పార్టీ చీలిక వైపు పయనిస్తోందా? అన్నంత తారాస్థాయికి చేరుకున్నాయి. తాజాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ఎంపిక వ్యవహారం టీఎంసీలో అంతర్గత విభేదాలను పూర్తిగా బయటపెట్టింది. టీఎంసీకి చెందిన ఓ వర్గం అధిష్ఠానం నిర్ణయించిన అభ్యర్థికి కాకుండా రెబెల్ నేత రితబ్రత బెనర్జీని ప్రతిపక్ష నేతగా ఎన్నుకునేందుకు సిద్ధమవుతోన్నట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మమతా బెనర్జీకి తన అత్యంత సన్నిహితుడైన శోభన్‌దేవ్ చటోపాధ్యాయను ప్రతిపక్ష నేతగా ప్రకటించడంతో తిరుగుబాటు మొదలైంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై రితబ్రత బెనర్జీతో పాటు మరో ఎమ్మెల్యే సందిపన్ సాహాను పార్టీ నుంచి మమతా బెనర్జీ సోమవారం బహిష్కరించారు. సస్పెన్షన్‌కు గురైన టీఎంసీ నేత రిజు దత్తా మాట్లాడుతూ.. ప్రస్తుతం బెంగాల్‌లో శివసేన తరహా (శివసేన చీలిక ఉదంతం) తిరుగుబాటు నడుస్తోందని

2లో..

# జగన్ తో అమరావతి రైతుల భేటీ

### – మీకు నేనున్నానంటూ జగన్ హామీ!



**అమరావతి** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక అరుదైన, అనూహ్యమైన పరిణామం చోటుచేసుకుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డితో అమరావతి ప్రాంతానికి చెందిన రైతులు సమావేశం అయ్యారు. అమరావతి రాజధాని విషయంలో ఇరుపక్షాల మధ్య తీవ్రమైన రాజకీయ, చట్టపరమైన పోరాటం నడవడం, తాజాగా మావిగన్ రాజధానిని ప్రతిపాదించిన సమయంలో ఈ తాజా భేటీ ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తాడేపల్లిలోని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నివాసానికి వచ్చిన అమరావతి జేఏసీ, రాజధాని ప్రాంత రైతు ప్రతినిధులు ఆయనతో సుదీర్ఘంగా ముచ్చటించారు. గతంలో మూడు రాజధానుల నిర్ణయం వల్ల తమ భూములు, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారాయని రైతులు ఈ సందర్భంగా జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది. అయితే నాటి నిర్ణయం వెనుక ఏ ప్రాంతానికీ అన్యాయం చేయాలనే ఉద్దేశం తనకు లేదని, అన్ని ప్రాంతాల సమాంతర అభివృద్ధే తన లక్ష్యమని జగన్ రైతులకు వివరించారు. గతంలో జరిగిన రాజకీయ పరిణామాలు, చేదు అనుభవాలను పక్కన పెట్టి, రాష్ట్ర హితం కోసం కలిసి ముందడుగు వేయాల్సిన సమయం వచ్చిందని జగన్ తెలిపారు.

2లో..

## సొసైటీ కార్యాలయంలో

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



పాల్వంచ, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ కార్యాలయం ఎదుట సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతు శ్రేయస్సే ధ్యేయంగా పాలన సాగిస్తోందన్నారు. రూ 2 లక్షల రైతు రుణమాఫీ, రైతు భరోసా కింద ఏటా ఎకరానికి రూ 12 వేల పెట్టుబడి సాయం, రూ 5 లక్షల రైతు బీమా వంటి పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ మోహన్ రావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్ధన రెడ్డి, జరబన సీతారాంబాబు, భూక్యా కిషన్, సొసైటీ సీఈవో జి. లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన

# జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల,జూన్ 02 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జాతీయ జెండాను మంగళవారం ఆవిష్కరించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి జిల్లా కలెక్టర్ పూల మాల వేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. పలువురు విద్యార్థులకు నోట్ బుక్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఏవో రాంరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ విగ్రహానికి ఘన నివాళులు



వనపర్తి, జూన్ 2, (తెలంగాణ వాణి ప్రతినిధి) తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయములో యువ నాయకులు వజ్రాల రమేష్ తెలంగాణ పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నాయకులతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. జయశంకర్ ఓడవని ముచ్చట పుస్తకం కె.సి.ఆర్ స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్రాన్ని సాధించి 9ఏండ్లు సుపరిపాలన అందించారని అన్నారు.ప్రజలు మళ్ళీ కె.సి.ఆర్ రావాలని కోరుకుంటున్నారని జయశంకర్ ఆశయాలు యువత స్ఫూర్తిగా తీసుకొని కె.సి.ఆర్ అడుగుజాడలలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

## తల్లాడలో తెలంగాణ

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడుగునూరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**





తల్లాడ, జూన్ 2 (తెలంగాణ వాణి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నూతనంగా తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి గౌడుగునూరి లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించరు. తెలంగాణ కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం ఎందరో బలిదానాలు చేస్తే ఆనాటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ పునర్విభజనలో భాగంగా తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అని కొనియాడారు ఈ కార్యక్రమంలో వారి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతిరెడ్డి, గోవింద శ్రీనివాసరావు, దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, సారక్క రెడ్డి, జక్కంపూడి కిషోర్,రాయల రాము, బొడ్డు వెంకటేశ్వర్లు, గణేషుల రవి, శ్రీనివాసరెడ్డి, దీవెల కృష్ణయ్య, మారెళ్ళ మల్లికార్జున్, తాళ్ల వెంకటేశ్వర్లు,పొట్టేటి జనార్దన్ రెడ్డి, మూకర ప్రసాద్,కంచ పోగు వెంకటేశ్వర్లు,మంగాపురం సర్పంచ్ నరసింహారావు, తెలగవరం సర్పంచ్ కాళోజీ,బిల్లుపాడు సర్పంచ్ ఎనిక కృష్ణవేణి, ముద్దనూరు సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి, అంబేద్కర్ నగర్ సర్పంచ్ మర్సకట్ల బాబు,ఓబుల సీతారామరెడ్డి, వెంకటరమణ తండా సర్పంచ్ మౌనిక, కోటిరెడ్డి, వివిధ గ్రామాల ఉపాసర్పంచ్ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.జై తెలంగాణ జై జై తెలంగాణ జై కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.

# ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు: రాజేష్ నాయక్



కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి) సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల వల్ల ప్రభావిత ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మహాధర్నాను అడ్డుకునేందుకు పోలీసులు ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలకు పాల్పడ్డారని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్టీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర కోఆర్డినేటర్ రాజేష్ నాయక్ ఆరోపించారు.తనను జూన్ 1న సాయంత్రం 5 గంటలకు పోలీసులు అదుపులోకి తీసుకుని సుజాతానగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారని, జూన్ 2 సాయంత్రం వరకు సుమారు 25 గంటలపాటు నిర్బంధించారని తెలిపారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద నిర్వహించాల్సిన మహాధర్నాను అడ్డుకునేందుకు ఎల్‌హెచ్‌పీఎస్, గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలను గృహనిర్బంధం చేయడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు.అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని, సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల వల్ల నష్టపోతున్న బాధితుల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో హైదరాబాద్‌లోని సింగరేణి సీఎండీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని గనులు, ఉద్యోగ అవకాశాలు, ప్రభావిత గ్రామాల అభివృద్ధిపై సింగరేణి యాజమాన్యం శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓపెన్‌కాస్ట్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇళ్లకు పగుళ్లు ఏర్పడటంతో పాటు పర్యావరణ కాలుష్యం పెరిగి ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభావిత కుటుంబాలకు ఆరోగ్య కార్డులు జారీ చేసి సింగరేణి ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని కోరారు. భూగర్భ గనులు, ఓబీ టెండర్లలో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, బ్లాస్టింగ్‌లకు బదులుగా యంత్రాల ద్వారా బొగ్గు తవ్వకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఓపెన్‌కాస్ట్ గనుల వల్ల వ్యవసాయ భూములు బీడుభూములుగా మారడం, చెరువులు ఎండిపోవడం, రైతులు జీవనోపాధి కోల్పోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పంతుల్యా నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్, హర్యా నాయక్, లచ్చు నాయక్, నాగేశ్వరరావు నాయక్, పృథ్వీ నాయక్, సాయి నాయక్, రాంప్రసాద్ నాయక్, భగవాన్‌దాస్ నాయక్, హరిదాసు నాయక్, రవి నాయక్, సక్రు నాయక్, కర్నా నాయక్, కిషన్ నాయక్, విజయ్ నాయక్, బాలా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో

# ముందుకు సాగుదాం

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేసుకుని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు.రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందిస్తూ, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుక సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతూ, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

# ములమాడ గ్రామంలో ఉద్రిక్తత

**- దళిత కుటుంబంపై దాడి చేశారంటూ ఆరోపణలు**

**వికారాబాద్** వికారాబాద్ జిల్లా నవాబ్పేట మండలం ములమాడ గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. పాత కక్షల నేపథ్యంలో గ్రామ సర్పంచ్ భర్త నరేందర్ రెడ్డి తన అనుచరులతో కలిసి దళిత కుటుంబంపై దాడికి పాల్పడ్డారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బాధితుల కథనం ప్రకారం, నరేందర్ రెడ్డి తన అనుచరులతో మంది వ్యక్తులతో కలిసి జిన్నారం బాలరాజు కుటుంబం నివాసానికి చేరుకుని దాడి చేశారు. ఈ ఘటనలో కుటుంబంలోని మహిళలు, పురుషులు, చిన్నారులను విచక్షణారహితంగా కొట్టారని, ఇంట్లోని సామగ్రిని బయటకు విసిరివేసి ఇంటిపై దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తున్నారు. దాడి సమయంలో కుటుంబ సభ్యులు భయాందోళనలకు గురయ్యారని స్థానికులు చెబుతున్నారు.

ఘటన సమయంలో పోలీసులు అక్కడే ఉన్నప్పటికీ దాడిని అడ్డుకోవడంలో విఫలమయ్యారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. బాధిత కుటుంబాన్ని రక్షించాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరపాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.ఇదిలా ఉండగా, నరేందర్ రెడ్డి వ్యవహార శైలిపై గతం నుంచే గ్రామంలో విమర్శలు ఉన్నాయని కొందరు స్థానికులు పేర్కొంటున్నారు. వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన సందర్భాల్లో కూడా దౌర్జన్యాలకు పాల్పడటం, ప్రత్యర్థులపై ఒత్తిడి తీసుకురావడం వంటి ఆరోపణలు గతంలోనూ వినిపించాయని చెబుతున్నారు. జిన్నారం బాలరాజు కుటుంబంపై జరిగిన తాజా ఘటన కూడా అదే ధోరణికి కొనసాగింపుగా కనిపిస్తోందని బాధితులు ఆరోపిస్తున్నారు. దళిత కుటుంబంపై జరిగినట్లు చెబుతున్న ఈ దాడి ఘటన స్థానికంగా కలకలం రేపింది. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సహా సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అల్వాల్‌లో దోపిడి దొంగల బీభత్సం

**మేడ్చల్** అల్వాల్ లో దోపిడి దొంగలు బీభత్సం సృష్టించారు. మచ్చ బొల్లారంలోని ఓ ఇంట్లో చోరికి పాల్పడ్డారు. బాధితుడు రమేష్ అరుణాచల్ ప్రదేశ్ కు వెళ్లాడు. దాంతో దొంగలు పక్కా స్కెచ్ తో దోపిడికి పాల్పడ్డ పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనలో 30 తులాల బంగారం, వెండి ఆభరణాలు, లక్ష రూపాయల నగదు దొంగలు ఎత్తుకెళ్లారు. ఇంటిగేటు, ఇంటి తాళాలు పగలగొట్టిన విషయాన్ని గమనించి స్థానికులు రమేష్ కు సమాచారం అందించారు. దాంతో రమేష్ టాహుటిన అరుణాచల్ ప్రదేశ్ నుంచి తిరిగి వస్తున్నాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆరా తీస్తున్నారు.

## నిద్రలోనే ఇద్దరు మహిళలు

# సజీవదహనం

**ఏలూరు** వేలేరుపాడులో మంగళవారం తెల్లవారుజామున అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో వలగాని సావిత్రి ఇల్లు, పక్కనే ఉన్న లక్ష్మి ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. సావిత్రి ఇంట్లో నిద్రిస్తున్న ఆమె, సూర్యాపేట జిల్లా నుంచి వచ్చిన ఆమె అక్క సిగ పూలమ్మ ఇద్దరూ నిద్రలోనే సజీవదహనమయ్యారు. లక్ష్మి ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# జగన్ తో అమరావతి రైతుల భేటీ

ఈ సమావేశంలో రైతులు తమకు ఎదురవుతున్న ప్రస్తుత క్షేత్రస్థాయి ఇబ్బందులను మాజీ సీఎంకు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ.. అమరావతిలో పనులు అనుకున్నంత వేగంగా సాగడం లేదని, భూములు ఇచ్చిన రైతులకు రావాల్సిన వార్షిక కౌలు, ప్లాట్ల అభివృద్ధి వంటి అంశాల్లో ఇంకా జాప్యం జరుగుతోందని వారు చెప్పినట్లుగా తెలుస్తోంది. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు జరిగిన మేలును గుర్తు చేసుకున్న వారు.. వైఎస్సార్ వారసుడిగా జగన్ కూడా తమకు అండగా నిలబడాలని, ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ లోపల, బయట అమరావతి రైతుల హక్కుల కోసం పోరాడాలని కోరారు. పలువురు రైతులు భూసమీకరణలో ఇంకా భూములు ఇవ్వలేదు. ఆ భూముల్ని భూసమీకరణ ద్వారా తీసుకోవడానికి నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ నోటిఫికేషన్ సమస్యలపైనా జగన్ తో చర్చించారు.రైతుల విజ్ఞప్తులపై వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించినట్లుగా తెలుస్తోంది. అమరావతి కోసం భూములిచ్చిన ఏ ఒక్క రైతుకూ అన్యాయం జరగనివ్వనని ఆయన స్పష్టం చేశారు. మీరు రాష్ట్రం కోసం త్యాగం చేసి భూములు ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం మీకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ప్రతిపక్ష పార్టీగా మేము నిరంతరం ఒత్తిడి తెస్తాం అని జగన్ హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అమరావతిలో భారీగా అవినీతి జరుగుతోందని ఆ అవినీతికే వ్యతిరేకమని అమరావతి కాదన్నారు.అమరావతి అంటేనే వైఎస్ఆర్‌సీపీకి వ్యతిరేకం అనే ముద్రను చెరిపేసేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని ఆ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. రాజధాని రైతులతో జగన్ నేరుగా చర్చలు జరపడం ద్వారా భవిష్యత్తులో అమరావతి వేదికగా కొత్త రాజకీయ వ్యూహాలు అమలు చేయబోతున్నారనే సంకేతాలు వెళ్లాయి. కేవలం ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా, అమరావతి అభివృద్ధికి తమ పార్టీ ఎప్పుడూ అడ్డుకాదనే కొత్త లైన్‌ను జనాల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం ఈ భేటీ ద్వారా జరిగిందని భావిస్తున్నారు.

# తృణమూల్‌లో ముసలం

వ్యాఖ్యానించారు. దాదాపు 50 మంది ఎమ్మెల్యేలతో కూడిన రెబల్ వర్గం తామే అసలైన టీఎంసీ అని స్పీకర్ ముందు వాదించబోతున్నట్లు దత్తా తెలిపారు. మొత్తం 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేలలో 2/3 వంతు మంది వర్గంగా ఏర్పడటంతో తమ అభ్యర్థే ప్రతిపక్ష నేత అవుతారని ఆయన స్పష్టం చేశారు. అంటే, ప్రతిపక్ష నేత ఎంపిక అంశం తృణమూల్‌ను నిలువునా చీల్చినట్లు స్పష్టమవుతోంది.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో అధికారం కోల్పోయిన టీఎంసీలో అసంతృప్తి, విభేదాలు రోజురోజుకూ ముదురుతున్నాయి. అయితే, పార్టీ అధినేత్రి మమతా బెనర్జీపై కాకుండా, జనరల్ సెక్రటరీ అభిషేక్ బెనర్జీపై నాయకులు ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఆదివారం మమతా బెనర్జీ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఏకంగా 60 మంది ఎమ్మెల్యేలు హాజరుకాకపోవడంతో కలకలం రేపింది. ప్రస్తుతం కోల్‌కతాలో అసంతృప్తులను బుజ్జగించి, అసెంబ్లీలో పార్టీని కాపాడుకోవడానికి ముమ్మర చర్చలు సాగుతున్నాయి. శోభన్‌దేవ్ చటోపాధ్యాయను ప్రతిపక్ష నేతగా ప్రతిపాదిస్తూ స్పీకర్‌కు పంపిన లేఖలో కొంతమంది టీఎంసీ ఎమ్మెల్యేల సంతకాలను ఫోర్జరీ చేశారని ముఖ్యమంత్రి సువేందు అధికారి సోమవారం సంచలన ఆరోపణలు చేశారు. దీనిపై తృణమూల్ ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందిపన్ సాహా ఫిర్యాదు చేసినట్టు ఆయన వెల్లడించారు.ఈ ఫిర్యాదు చేసిన కొద్దిసేపటికే ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను పార్టీ నుంచి తృణమూల్ బహిష్కరించింది. స్పీకర్‌కు అందజేసిన ఎమ్మెల్యేల జాబితాతో కూడిన లేఖపై సంతకం చేసింది పార్టీ ప్రధాన కార్యదర్శేనని, ఈ ఫోర్జరీకి అభిషేక్ బెనర్జీయే బాధ్యుడని ఎమ్మెల్యే సాహా ఆరోపించారు. ప్రస్తుతం ఈ అంశంపై పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆదేశాలతో సీఐడీ విచారిస్తోంది. ఇప్పటికే పలువురు టీఎంసీ నేతలకు నోటీసులు జారీ చేయగా, అభిషేక్ బెనర్జీకి కూడా సీఐడీ సమన్లు పంపింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత తన నాయకులను కాపాడుకోవడానికి తృణమూల్ కాంగ్రెస్ తీవ్రంగా శ్రమిస్తోంది. పలువురు సీనియర్ నాయకులు పార్టీ పనితీరుపై బహిరంగంగానే తమ అసంతృప్తిని వెళ్లగక్కుతున్నారు. టీఎంసీలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితిపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి దిలీప్ ఘోష్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. “ఇకపై ఆ పార్టీలో కేవలం అత్త, అల్లుడు (మమతా బెనర్జీ, అభిషేక్ బెనర్జీ) మాత్రమే మిగులుతారు. మిగతా నేతలంతా త్వరలోనే పార్టీని వీడటం ఖాయం” అని ఎద్దేవా చేశారు.

# ఓట్ల గల్లంతుపై మీడియా దృష్టి పెట్టాలి

దినోత్సవ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై ఆయన కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అసలు ప్రత్యర్థులే లేరని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ తీరును తప్పుబడుతూ.. “భారతీయ జనతా పార్టీ పక్కా రైతు వ్యతిరేక పార్టీ” అని ఆయన దుయ్యబట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే ప్రభుత్వాలకు, పార్టీలకు ప్రత్యేకంగా ప్రచారం అవసరం లేదని.. తాము చేసిన పనులే మాట్లాడతాయని చెప్పారు. ఇప్పటికే జరిగిన అసెంబ్లీ, లోక్‌సభ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన సత్తా ఏంటో నిరూపించుకుందని ఆయన గుర్తుచేశారు. ఇదే క్రమంలో అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం త్వరలోనే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని భట్టి విక్రమార్క వెల్లడించారు.

# ఈసారి మరింత బలంగా ‘ఎల్ నినో’

మరికొన్ని చోట్ల భారీ వర్షాలు, వరదలకు కారణమవుతుంది.ఈసారి రాబోయే ఎల్ నినో, ఇప్పటికే పెరిగిన భూతాపంతో జతకలవడంపై శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా ఎల్ నినో ప్రభావం మరింత తీవ్రమవుతోందని, దీనివల్ల 2027 సంవత్సరం చరిత్రలోనే అత్యంత వేడి సంవత్సరంగా రికార్డు సృష్టించే ప్రమాదం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎల్ నినో వల్ల కలిగే విపరీత వాతావరణ పరిస్థితులైన వరదలు, కరవులు, తీవ్రమైన వేడిగాలులను ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలు సిద్ధంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

# పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు

తెలంగాణ రాజకీయాల్లో పవన్ కల్యాణ్ టెస్టు చేస్తున్నారనేది వాస్తవం అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలంగాణకు రావడానికి వెళ్లడానికి ఎలాంటి అభ్యంతరాలు లేదు అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. కానీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజే గెలికి నవ నిర్మాణం పేరుతో సభ పెడుతామంటే చూస్తూ ఊరుకునే పరిస్థితి లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలకు ఆంధ్ర ప్రజలకు ఎప్పుడూ స్వాగతిస్తుందని అన్నారు. మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామని పవన్ కల్యాణ్ ఎప్పుడైనా తెలంగాణకు మద్దతు ఇచ్చారా? తెలంగాణ అమరవీరులకు ఏనాడైనా అండగా నిలిచారా అని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

# పుష్కర తెలంగాణ..ముష్కరుల పాలైంది

కొంత మంది చెలరేగిపోతున్నారన్నారు. దేశపతి శ్రీనివాస్ గారు చెప్పినట్లు వేటగాడు చెప్పిన పిట్టకథలు నిజం కావొద్దు అంటే, సింహం తన కథ తాను చెప్పాలని, ఆ సింహం మీరే కావాలని కేటీఆర్ కార్యకర్తల్లో నయా జోష్ ను నింపారు. కేసీఆర్ చెప్పడం కాదు.. ఒక్కొక్క గులాబీ సైనికుడు, ఒక్కొక చెల్లి, ఒక్కొక అక్క తెలంగాణ ప్రస్థానం గురించి చెప్పాలన్నారు.

# రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం

గాంధీలకు ధన్యవాదాలు తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణలో అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులు, యువత, ఆడబిడ్డల ఆకాంక్షలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణ పేద వర్గాల సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి సాధన కోసం గడిచిన రెండున్నరేళ్లుగా అమలు చేస్తున్న పథకాలను ప్రస్తావించారు.తెలంగాణ రైజింగ్ -2047 దార్శనికత, రాష్ట్రం మొత్తానికి ఒకే మాస్టర్ ప్లాన్ రూపొందించడం దేశంలో ఎక్కడా లేదని క్యూర్ ప్యూర్, రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి మూడంచెల అభివృద్ధి వ్యూహాన్ని అనుసరిస్తున్నామని తెలిపారు. “తెలంగాణ ఆవిర్భావం తర్వాత మన దశ - దిశ ఏమిటన్న స్పష్టత లేదు. నలుగురు వ్యక్తుల ఆలోచనలే రాష్ట్ర భవిష్యత్ అన్నట్టుగా నాటి పరిస్థితి ఉండింది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మేధావుల మధనంతో తెలంగాణకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశాం. తెలంగాణకు అత్యంత కీలక ఆధారమైన వ్యవసాయం. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, అనుబంధ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకంతో వరి, మొక్కజొన్న, పత్తి పంటల విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. తెలంగాణ రైతులు కార్యసాధకులు కావాలంటే అప్పులేని పరిస్థితి ఉండాలన్న ఒకేసారి రూ. 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేయడమే కాకుండా గడిచిన రెండున్నరేళ్లలో వ్యవసాయానికి, రైతు సంక్షేమానికి రూ. 1 లక్షా 56 వేల 496 కోట్లు ఖర్చు చేశాం” అని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. “దళారుల బారిన పడి మోసపోకూడదని, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చెల్లిస్తూ, ఎంత భారమైనా సరే, చివరి గింజ వరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాం. తెలంగాణ నీటి కోసం దశాబ్దాలు గోస పడింది. పదేళ్ల గత పాలనలో సైతం పరిస్థితులు మారలేదు. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాలు తేల్చి, ప్రాజెక్టులు పూర్తి చేసే విషయంలో ప్రజాప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది. ఈ విషయంలో రాజీ లేకుండా, లౌక్యంతో, రాజకీయ విజ్ఞతతో పని చేస్తాం. తెలంగాణకు వర ప్రదాయని ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నాం” అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు ఫలితంగా మహిళా సంఘాలు ఇప్పుడు ఆర్థిక శక్తి కేంద్రాలుగా, ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్షేత్రాలుగా తయారవుతున్నాయని తెలిపారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ. 500లకే ఎల్పీజీ సిలిండర్లు, గృహజయోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాల గురించి వివరించారు.

RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
బుధవారం, జూన్ 3, 2026

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి యూనిఫాం అందజేసిన గ్రామపంచాయతీ సర్పంచ్. ఉప సర్పంచ్.



తల్లాడ, జూన్ 2 (తెలంగాణ వాణి) : తల్లాడ మేయర్ గ్రామపంచాయతీ ఆవరణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పి నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి దుస్తుల పంపిణీ చేసి పారిశుద్ధ కార్మికులకు రక్షణ పరికరాలు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతు ఒడగా ఇటీవల పాలకవర్గ సభ్యులతో చర్చించి 30% వేతనాలు పెంచడం జరిగిందని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులపై ప్రత్యేక శ్రద్ధతో వారు పడుతున్న ఇబ్బందులను గమనించి వేతన సవరణ చేయటం చాలా సంతోషమని ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునురి లక్ష్మిరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ముకర ప్రసాదు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి. వీరారెడ్డి, ధూపాటి భద్రరాజు, శ్రీనివాస్ రెడ్డి, పొట్టేటి జనార్ధన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కర్నాటి లక్ష్మారెడ్డి, కార్యదర్శి శ్రీ హరికృష్ణ, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించిన బెజవాడ లిఖిత

**- సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.**



**తల్లాడ, జూన్ 2 (తెలంగాణ వాణి):** పదో తరగతి పరీక్షా ఫలితాల్లో తల్లాడ మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని బెజవాడ లిఖిత సత్తా చాటారు. ప్రభుత్వం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో 565 మార్కులతో తల్లాడ మండలంలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. గ్రామ పంచాయతీ వర్కర్ గా పనిచేస్తున్న బెజవాడ కొరివీర యాదవ్ కుమార్తె లిఖిత చిన్ననాటి నుండి చదువులో మంచిగా రాణించేది. ఈ సందర్భంగా ఈరోజు పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ప్రతిభ కనబరిచి తల్లాడ మండలంలోని ద్వితీయ స్థానాన్ని సాధించి అన్నారుగూడెం గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చింది. అంతేగాక బాసర త్రిబుల్ ఐటీ లో సీట్ సాధించింది ఈ సందర్భంగా ఆ విద్యార్థినిని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారుగూడెం మాజీ వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ తదితరులు అభినందనలు తెలిపి సన్మానించారు రానున్న రోజుల్లో కూడా మంచిగా చదివి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లంకి వెంకటయ్య, గోపాలపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల వెంకటి మారెళ్ళ మోహన్రావు,కిసింది, గొడ్ల ఎర్ర వెంకటి, బాబు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**తల్లాడ, జూన్ 2 (తెలంగాణ వాణి):** స్థానిక మండలంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డాక్టర్ తెల్లూరి చిన్న యేసు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు కళాకారులను గుర్తించి సన్మానించడం జరిగినది. కొన్ని సంవత్సరాల నుండి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ లో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న క్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు స్వచ్ఛంద కార్యక్రమమునకు హాజరై వారు మాట్లాడుతూ చట్టాలపై ప్రజలకు అవగాహన ప్రజల్లో ధైర్యాన్ని కల్పిస్తున్నటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండర్ వారికి ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శ్రీధర్ రాజు, గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ లక్ష్మారెడ్డి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఫౌండర్ డాక్టర్ ఎనుముల రుక్మిణి, మేడిది సుబ్బయ్య ట్రస్ట్ మేడిది వెంకటేశ్వరరావు, కాటూరి సంజీవరావు, ఎస్ ఆర్ కె సుధాకర్ రావు, కిరణ్ కుమార్, ఎన్జీవో కొత్తపల్లి ఎస్తేరు, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేజ వత్తు పార్వతి, తెలంగాణ స్టేట్ ప్రధాన కార్యదర్శి మాలోత్ కళ్యాణి, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కన్వీనర్ కోట రాధా, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు చార్లెస్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ ఇంచార్జ్ పర్వత రాజేశ్వరి, హ్యూమన్ రైట్స్ పౌండేషన్ స్టేట్ సెక్రటరీ కాసింబి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ స్వరూప, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ తేజ వత్తు రాంబాబు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మాలోత్ సీతారాములు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కంచి కుటుంబరావు, రాహేలు, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షులు తేలూరి నాగమణి, తేజశ్రీ, కంబాల శివ, లీల ఫౌండర్ జేఎన్ఎస్ ఫౌండర ఝాన్సీ, బుక్య శ్రీదేవి, గుడిపల్లి రమాదేవి, నారాయణరెడ్డి, తదితర ఫౌండేషన్ ఫౌండర్లు కళాకారులు కంచ పోగు ప్రసన్నకుమారి, తదితరులు పాల్గొని సన్మాన కార్యక్రమం అవార్డు ఫంక్షన్ విజయవంతం చేసినారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**చర్ల, జూన్ 2 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్, డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చీమలమర్రి మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి, రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా విజయ్ నాయుడు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, ప్రజలు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రం మరింత పురోగతి సాధించేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. చీమలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ, తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్ర అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ**



**చర్ల, జూన్ 2 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల కన్వీనర్ దొడ్డి తాతారావు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా దొడ్డి తాతారావు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001లో కేసీఆర్ ప్రారంభించిన ఉద్యమం 13 సంవత్సరాల పాటు కొనసాగి, 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, దళిత బంధు, బీసీ బంధు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్ వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే 24 గంటల ఉచిత విద్యుత్, పోడు భూముల పంపిణీ, మెడికల్ కళాశాలల ఏర్పాటు, గురుకుల విద్యాసంస్థల విస్తరణ, జిల్లాల పునర్వ్యవస్థీకరణ వంటి చర్యలతో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. 2028 ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించి కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో-కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, సయ్యద్ అజీజ్, పంజా రాజు, కాకి అనిల్, తడికల బుల్లెబ్బాయి, గోరింట్ల వెంకటేశ్వరరావు, తోటపల్లి మాధవరావు, దినసరపు భాస్కర్ రెడ్డి, బత్తుల వీరన్న, కుంజా కమలతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

**- రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**భద్రాచలం, జూన్ 2 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచల పట్టణంలోని డివిజనల్ కరెంట్ కార్యాలయంలో సోమవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండనకా, వాననకా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు శ్రమిస్తున్న విద్యుత్ శాఖ కార్మికులు రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. రక్తదానం ద్వారా ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ఎంతో మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన సిబ్బంది, యువకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి మెమెంటోలు అందజేశారు. అలాగే ఎమ్మెల్యే ప్రజా సంబంధాల అధికారి ఇర్ప రాజు రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకోవడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ, పార్టీ నాయకులు బోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, 12వ వార్డు సభ్యుడు కారం దుర్గారావు, రసమళ్ళ రాము, రాయల శ్రీను, యూత్ కాంగ్రెస్ నాయకులు గాడి విజయ్, ఆకుల వెంకట్, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్‌పర్తిలో పేకాట ఆడుతూ ముగ్గురు పట్టివేత

**(హసన్ పర్తి జూన్ 2(తెలంగాణ వాణి ప్రతినిధి)** హసన్‌పర్తి మండలం సిద్దాపూర్ గ్రామంలో డబ్బు పందెంతో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను హసన్‌పర్తి పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఎస్ఐ ఆర్. మల్లికార్జున్, పీసీలు ఎం. కర్ణాకర్, ఎ. వెంకటస్వామిలతో కలిసి సిద్దాపూర్ గ్రామ పరిధిలో గస్తీ నిర్వహిస్తుండగా, ముస్కు రాణి ఇంటి ముందు కొందరు వ్యక్తులు డబ్బు పందెంతో పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. సమాచారం మేరకు పోలీసులు ఉదయం సుమారు 9 గంటలకు దాడి నిర్వహించగా, ముగ్గురు వ్యక్తులు పేకాట ఆడుతూ కనిపించారు. పోలీసులను గమనించిన వెంటనే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసులు వెంబడించి వారిని అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారిని ముస్కు రవి (40), ముస్కు శ్రీనివాస్ (20), ముస్కు కిరణ్ (36)గా గుర్తించారు. వారి నుండి రూ.2,150 నగదు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకుని హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు తరలించి, చట్టపరమైన చర్యలు చేపట్టారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలి : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.



**నిర్మల్, జూన్:02(తెలంగాణ వాణి ప్రతినిధి)** వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే ముగించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం దస్తురాబాద్ మండలంలోని బుట్టాపూర్, రేవోజిపేట్ గ్రామాలలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ, మండలంలోని మొత్తం కొనుగోలు కేంద్రాలు, వచ్చిన పంట దిగుబడి, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, గోదాములకు మిల్లులకు తరలించిన ధాన్యం, ఇంకా కొనుగోలు చేయాల్సిన ధాన్యం, అందుబాటులో ఉన్న హమాలీలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియ సక్రమంగా జరుగుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలుపై రైతులు ఏమాత్రం ఆందోళన పడవలసిన అవసరం లేదని, ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ తనిఖీలలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్ యాదవ రావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## టియుజేఏసీ ఆధ్వర్యంలో అమరవీరులకు నివాళులు




**భువనగిరి జూన్: 02(తెలంగాణ వాణి విలేఖరి)** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలో టియుజేఏసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి టి యు జెఎసి రాష్ట్ర మహిళా చైర్మన్ తమ్మల్ల శోభరాణి అదే శాల మేరకు మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లాలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టియు జెఎసి చైర్మన్ యాదగిరి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమాకారుల కమిటిలో ఉద్యమ సంఘ నాయకులు మహిళా ఉద్యమ నాయకురాలు విద్యార్థినులు ఆర్టీసీ సింగరేణి ఉద్యోగులకు కూడా అఖిల పక్షం కమిటిలోకి పిలవాలని కోరారు. 1969 లో ఉద్యమ సమయంలో అమరులైన 369 మంది మలిదిశలో సుమారు 1200 మంది అంగ వైకల్యం చేందినవారు సుమారు 30 మంది జైలుకు వెళ్లిన వాళ్లతో మొత్తం అందరిని కలుపుకొని సునురుగా 4000 పైన ఉన్నారు. బైండోవర్ కేసులు న్యూస్ పేపర్ కటింగ్ ఫోటోలు ఆర్టీసీ సింగరేణి ఉద్యోగులు పరోక్షంగా ప్రత్యక్షంగా పాల్గొన్న వాళ్లలో సుమారుగా 70 వేల మంది ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన 25 వేల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలము జిల్లా హెడ్ క్వార్టర్లో ఇవ్వాలని కమిటీలో ఒకేసారి ఉద్యమకారులని సంక్షేమ బోర్డులో చేర్చాలని కొంతమందికి ఇప్పుడు మరి కొంతమందికి తరువాత అని భేదాభిప్రాయం లేకుండా చూడాలని కోరారు. లేని యెడల ఉద్యమాలను ఉవ్వెత్తున చేయవలసిన అవసరం వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుజేఏసి నాయకులు బోళ్ల రాఘవరెడ్డి బిల్ల శ్రీనివాసు కాయితి బాల్ రెడ్డి మారోజు కుమారస్వామి కర్రే చంద్రమౌళి కొన్నె శివకుమార్ గంధ మల్ల గోపాల్ చేర్యాల సుగుణ తునికి బిక్షపతి అంకిరెడ్డి వినోద తదితరులు పాల్గొన్నారు.

## విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా తోటకూర యాదయ్య నియామకంలి



భువనగిరి జూన్: 02(తెలంగాణ వాణి విలేకరి) భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ కరస్పాండెంట్ తోటకూర యాదయ్య యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం సీనియర్ జర్నలిస్టులు, సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోటకూర యాదయ్య యాదవ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లాలో అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తానని పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా పరంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు కొడారి వెంకటేష్, పాక జహంగీర్ యాదవ్ లు తోటకూర యాదయ్య ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ఉపాధ్యాయ బృందం తోటకూర కృష్ణ, తోటకూర సంతోష, పాక మౌనిక, పింకి భవ్య, స్వప్న, ప్రమీల కనకలక్ష్మి, రషీద, మాధవి సరిత, జోసెఫ్ షాబుద్దీన్, కృష్ణ, నవరతన్, సురేందర్ పాఠశాల సిబ్బంది, రాజు ఇంద్రయ్య, అయేషా తదితరులు పాల్గొన్నారు.

## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్ మన్నె వెంకట కృష్ణ



టేక్మాల్ / జూన్ 02 తెలంగాణ వాణి ప్రతినిధి ) విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం వారి చదువుకు రవాణా సౌకర్యం అడ్డుకాకూడదనే లక్ష్యంతో విద్యార్థుల భవితవ్యమే లక్ష్యంగా నరసింహారావు దేశ్పాండే సర్పంచ్ దాదాయిపల్లి. శ్రీ రాధా మనోహర్ గోశాల ఫౌండేషన్ చైర్మన్ సాకారంతో మంగళవారం టేక్మాల్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో సర్పంచ్ మన్నే వెంకట కృష్ణ ఆధ్వర్యంలో 13 మంది విద్యార్థునుల కు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ రేణుక రెడ్డి. తహసిల్దార్ తులసీరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మన్నే వెంకట కృష్ణ మాట్లాడుతూ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు ఎదుర్కొనే ప్రధాన సమస్యల్లో రవాణా సౌకర్యం ఒకటని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సైకిళు పంపిణీ చేయడం ద్వారా విద్యార్థులు సమయానికి పాఠశాలకు చెరుకోవడంతో పాటు విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారిస్తారని పేర్కొన్నారు. అంతేకాకుండా వ్యక్తిగత రవాణా సౌకర్యం కల్పించడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్థుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని తోడుపాటునందిస్తున్న శ్రీ రాధా మనోహర్ గోశాల ఫౌండేషన్ చైర్మన్ నరసింహారావు దేశ్పాండే కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సిఐ రేణుక రెడ్డి. తాహసిల్దార్ తులసి రామ్. తో కలిసి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విక్రమ్ కుమార్ దేశ్ పాండే. ఉప సర్పంచ్ గణేష్. మాజీ సర్పంచ్ పాండ్య నాయక్. వార్డు సభ్యులు. కుసంగి పాఠశాల ఉపాధ్యాయులు శంకర్. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- లబ్ధిదారులకు పథకాలు పంపిణీ - అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**రాజన్న సిరిసిల్ల,జూన్ 02 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ప్రభుత్వ విప్ ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణను విజయవంతంగా పూర్తి చేశామని, దీనిద్వారా ప్రభుత్వ ఫలాలను నేరుగా ప్రజలకు చేరవేస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానంలో నిలిచిందని, 2,720 ఇళ్లు ఇప్పటికే పూర్తి చేసి 149 కోట్లు లబ్ధిదారులకు జమ చేశామని తెలిపారు.?చేనేత రంగానికి ఊతమిస్తూ కోట్లాది రూపాయల వస్త్రోత్పత్తి ఆర్డర్లను సిరిసిల్ల మగ్గాలకు కేటాయించామని, నేతన్నలకు భద్రతతో పాటు అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు 6.10 కోట్ల బీమా అందిస్తున్నామని అన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి 291 కోట్లతో పనులు వేగవంతం చేశామని, మల్కపేట జలాశయం ద్వారా వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని అన్నారు.?మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు వంటి పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు. వ్యవసాయం, విద్యా, వైద్య రంగాలలో జిల్లా అద్భుత ప్రగతిని సాధిస్తోందని,రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ ఫలాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.

**స్టాళ్ల పరిశీలన :**

అటవీ శాఖ, డీఆర్డీఓ, పోలీస్ శాఖ, పౌర సంబంధాల శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్, ఎస్పీ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పర్యావరణ ఉత్సవాల కింద అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే, అధికారులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, అదనపు ఎస్పీ చంద్రయ్య, వేములవాడ ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ నాగేంద్రచారి, సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్**

**జగిత్యాల:మే 02(తెలంగాణ వాణి ప్రతినిధి)** జగిత్యాల కలెక్టరేట్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించగా, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మరియు పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ప్రైజెస్ శాఖ మంత్రి మహ్మద్ అజహారుద్దీన్ జిల్లా ప్రగతి సందేశం అందించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో వైభవంగా జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలో, ప్రపంచ స్థాయిలోనూ అగ్రస్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఈ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047,ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించడమే పరిపాలన లక్ష్యం అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ చెప్పిన అడుగుజాడల్లోనే నడుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన సాగిస్తున్నాం. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి సాధించడానికి, ప్రజలను భాగస్వాములుగా చేస్తూ ముందుకు సాగడానికి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు ప్రధాన ప్రాంతాలుగా గుర్తించామన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింతగా చేరువ చేయాలనే సంకల్పంతో మార్చి 06,2026 నుంచి జూన్ 12, 2026 వరకు చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం జగిత్యాల జిల్లాలో విజయవంతంగా జరుగుతోందన్నారు. రాష్ట్రంలో వచ్చే ఐదేళ్లలో లక్ష కోట్ల బ్యాంకు ఋణాలను వడ్డీ లేకుండా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఇప్పటి వరకు 783 కోట్ల 70 లక్షల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగింది. వడ్డీ మాఫీ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి 793 కోట్ల 74 లక్షల వడ్డీ మాఫీ నిధులను అందించడం జరిగింది. స్త్రీ నిధి సంస్థ ద్వారా మహిళలకు ఈ ఆర్థిక సంవత్సరంలో 80 కోట్ల రుణాలు ఇవ్వడం జరిగింది, స్వశక్తి సంఘాల సభ్యులతో బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ అద్దె ఒప్పందం, కోరుట్లలో పెట్రోల్ బంక్, సారంగాపూర్ మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతున్నదన్నారు. 2025-26 యాసంగి కాలానికి 141 కొనుగోళ్ల కేంద్రాల్లో 15 వేల 302 రైతుల నుండి వడ్లు కొనుగోలు చేసి 292 కోట్లు, రైతుల ఖాతాలో నేరుగా జమ చేశాం. ఒక లక్షా 18 వేల 448 యూనిఫాం లను కుట్టించే విధంగా ప్రణాళికలు చేయడం జరిగింది. 5 కోట్ల రూపాయల నిధులతో జిల్లా సమాఖ్య భవనం ఏర్పాటు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. జిల్లాలో ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని 7 కోట్ల 69 లక్షల మంది మహిళలు వినియోగించుకున్నారు. 318 కోట్ల 99 లక్షల రూపాయల లబ్ధి పొందారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఇప్పటి వరకు 1 లక్ష 98 వేల 417 గ్యాస్ సిలిండర్లను 500 రూపాయలకే సరఫరా చేయడం జరిగింది. దీనికి 23 కోట్ల 74లక్షల రూపాయల సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు. 200 యూనిట్లలోపు విద్యుత్ వాడే వినియోగదారులందరికి జీరో బిల్లులు జారీ చేస్తోందని, జిల్లాలో 2 లక్షల 10 వేల 376 సర్వీసులకు గాను 167 కోట్ల 11 లక్షల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందన్నారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు తీసుకువెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి,



సర్వతోముఖాభివృద్ధికి నిర్మాణాత్మక సహకారం, సూచనలు అందిస్తున్న పార్లమెంటు సభ్యులకు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులకు, జిల్లా ఉన్నతాధికారులకు, పోలీస్ సిబ్బందికి, న్యాయాధికారులకు, ఉద్యోగులకు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులకు, స్వాతంత్ర్య సమరయోధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేశ్, ఆర్డీవో లు, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...



రాజన్న సిరిసిల్ల,జూన్ 02 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ శాఖలోని ఉన్నతాధికారులకు, సిబ్బందికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ సమాజం వేగంగా అభివృద్ధి చెందాలంటే శాంతి భద్రతలు పటిష్టంగా ఉండటం ఎంతో అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రజలందరికీ భద్రత కల్పించడంతో పాటు శాంతి పరిరక్షణ బాధ్యతను ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో నిర్వర్తించాలని అన్నారు.?ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, ఏఓ పద్మ, సీఐలు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, రవీందర్, మొగిలి, రవి, ఆర్ఐలు మధుకర్, సురేష్‌లతో పాటు పలువురు ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి నివాసంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగిత్యాల: మే 02(తెలంగాణ వాణి ప్రతినిధి) జగిత్యాల పట్టణంలోని జీవన్ రెడ్డి గారి కార్యాలయంలో మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు న్యాయవాది తాటిపర్తి రాంచంద్ర రెడ్డి, యువజన నాయకులు తాటిపర్తి సికే రెడ్డి, జగిత్యాల కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జీవన్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం ప్రొఫెసర్ జయ శంకర్ చిత్ర పటానికి పులమాలలు వేసి, నివాళులు అర్పించారు. కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి, జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో బషీర్ బాగ్ కాల్పులకు చలించి, తెలంగాణ ప్రాంత ప్రజల కడగండ్లు తీరాలంటే తెలంగాణ రాష్ట్రం అవసరమని కెసిఆర్ తన ఉప సభాపతి పదవికి రాజీనామా చేసి, తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించారని తెలిపారు. దేశములోని అన్ని పార్టీలను ఒప్పించి,తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కెసిఆర్ తెలంగాణ సాధన కోసం ఉద్యమించుకుంటే ఈనాడు తెలంగాణ రాష్ట్రమే ఉండేది కాదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను ఆదుకునేందుకు రైతు బంధు, రైతు బీమా పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మార్చారని, ఆడబిడ్డలకు అండగా నిలవాలని కళ్యాణ లక్ష్మీ, షాది ముభాకర్ ప్రవేశ పెట్టిన పథకాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా విద్యా సదుపాయాల కోసం అత్యధికంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారని కొనియాడారు. పది జిల్లాలని ముప్పై జిల్లాలుగా ఏర్పాటు చేసి, జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు అందుబాటులోకి తీసుకువచ్చి, చరిత్రలో నిలిచిపోయారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చుకొని, వ్యక్తిగత, కుటుంబ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. వరి ధాన్యం కొనుగోలులో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, బీజేపీ కాంగ్రెస్ తోడు దొంగలుగా తయారై రైతుల సమస్యలు పట్టించుకోవడంలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే పెట్రోల్ డీజిల్ పై వ్యాట్ తగ్గించాలని, తెలంగాణ కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన కానుక అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణం కోసం మలి దశ ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## పూరీ తీరంలో మెరిసిన హరీష్ రావు ప్రతిరూపం

**- జనహృదయ నేతకు జన్మదిన కానుక..!**

**- - అభిమానాన్ని చాటిన లలిత సోమి రెడ్డి..!**

**- అందరి దృష్టిని ఆకర్షించిన సాండ్ ఆర్ట్..!**




**పటాన్ చెరు, జూన్ 2 (తెలంగాణ వాణి రిపోర్టర్):** ప్రజాసేవలో తనదైన ముద్ర వేసి, తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని తెల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్లెపల్లి లలిత సోమి రెడ్డి వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపారు. ఒడిశాలోని ప్రసిద్ధ పూరీ బీచ్ తీరంలో ఇసుక కళారూపం (సాండ్ ఆర్ట్) ద్వారా హరీష్ రావు చిత్రపటాన్ని ఆవిష్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సాండ్ ఆర్ట్ స్థానిక ప్రజలను, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా లలిత సోమి రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న హరీష్ రావు నాయకత్వం తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఆయన మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధి, రైతు సంక్షేమం, ప్రజా సేవల పట్ల ఆయన చూపిన అంకితభావం అనేక మందికి స్ఫూర్తిగా నిలుస్తోందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాలు ఆయనకు కలగాలని కోరుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల మనిషిగా నిలిచిన హరీష్ రావు సేవలు చిరస్మరణీయం. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఆయనకు మరెన్నో విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను" అని లలిత సోమి రెడ్డి పేర్కొన్నారు.

## ఎండపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో దొండ కృపాకర్**

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎం ఆర్ ఓ ఎడ్ల అనిల్ కుమార్**



**ఎండపల్లి:జూన్ 02 (తెలంగాణ వాణి)** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం లో ఎమ్మార్వో ఎడ్ల అనిల్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్క రించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు, అలాగే ఎంపీడీవో కార్యాలయం లో ఎంపీడీవో దొండ కృపాకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. మండల విద్యాధికారి కార్యాలయం లో సముద్రాల హరికృష్ణ జాతీయ జెండా ను ఆవిష్కరించారు అలాగే పలు గ్రామపంచాయతీ కార్యాలయాల లో గ్రామ సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు పాఠశాల లో ప్రధానోపాధ్యాయు లు జాతీయ జెండాను ఆవిష్క రించారు. రైతు వేదికల వద్ద ఏవో, జాతీయ జెండా ను ఆవిష్క రించారు. పలు రాజకీయ పార్టీల ఆధ్వర్యం లో మండల పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పలు గ్రామాల కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బుగ్గారం మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



జగిత్యాల బుగ్గారం :2( తెలంగాణ వాణి విలేకరి )జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం కేంద్రం లో బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగునూరి నర్సగౌడ్ జనరల్ సెక్రటరీ బత్తుల తిరుపతి బుగ్గారం సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్య శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పెద్దనవేణి శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నాపూర్ చారి,గ్రామ శాఖ అధ్యక్షులు కోడిమ్యల రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడెపు లింగన్న, వార్డు సభ్యులు బెజ్జారాపు రాజు,కేలేటి శిరీష పోసరాజ్, పోగుల సమత తిరుపతి, ఆకుల శేఖర్, పెద్దణవేని రూప ఓదెలు,పొనకంటి కైలాసం, అహ్మద్ షరీఫ్, దసర్తి పోసన్న, రాజేశం, పరుమాల సత్తన్న, శ్రీనివాస్, నక్క శంకర్,నగునూరి వెంకన్న, దూడ తిరుపతి,రహ్మత్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- కార్మికవర్గ శ్రేయసే ఐఎన్టియుసి లక్ష్యం**

**- కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్**



కొత్తగూడెం సింగరేణి, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని అధికారులు కార్మిక వర్గం ఐక్యంగా మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఏరియాలోని మైన్స్,ఓపెన్ కాస్ట్, డిపార్ట్మెంట్లలో జెండా ఆవిష్కరణ కార్యక్రమా లు నిర్వహించారు.అలాగే జిఎం ఆఫీస్ నందు జనరల్ మేనేజర్ శాలేం రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది. వారితోపాటు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులు పాల్గొన్నారు. అనంతరం రుద్రంపూర్ లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు పూల మాలవేసి నివాళులర్పించడం జరిగింది. అలాగే తెలుగు తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం అమరవీరుల స్తూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ నిర్వహించడం జరిగింది. అలాగే ప్రగతి వనంలో జెండా ఆవిష్కరించి ఆకాశంలోకి బెలూన్లు వదలడం జరిగింది. ప్రగతి వనంలో ఏర్పాటుచేసిన స్టాల్స్ లను జి.ఎం చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రగతి వనంలో సాంస్కృతిక కార్యక్రమలలో కుటుంబ సభ్యులతో సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. కాగా అధికారులు, ఐఎన్టియుసి నాయకులు, సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ, ఫిట్ కార్యదర్శి లు, ట్రెజరర్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, ఆల్ కమిటీ మెంబర్స్,కార్యకర్తలు, ఇతర యూనియన్ నాయకులు, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, రుద్రంపూర్ ప్రజలు, మిత్రులు శ్రేయోభిలాషులు, తదితర కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేశారు.

# 6వ బెటాలియన్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండా ఆవిష్కరించిన కమాండెంట్ రమణ**



లక్ష్మీదేవిపల్లి, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలపరిధిలోని 6వ బెటాలియన్ చాతకొండలో కమాండెంట్ పి.సి.వి. రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కమాండెంట్ రమణ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించి, బెటాలియన్‌లో విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు, సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఎందరో కృషి, త్యాగాల వల్లనే చిరకాల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతతో పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. మిఠాయిలు పంపిణీ చేసి, రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సేవకు అంకితభావంతో పనిచేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు హెచ్. అబ్దుల్ రషీద్, కె. శంకర్, మరియధాస్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**



కొత్తగూడెం జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఎంపీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు, యువకుల ఆత్మబలిదానాలతో, సోనియా గాంధీ ఇచ్చిన మాటతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఇది. ఆరు దశాబ్దాల కలను సాకారం చేసిన అమరుల త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోకూడదని అన్నారు. "కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన తెలంగాణను ప్రజా ప్రభుత్వం బంగారు తెలంగాణగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలతో ప్రజల ఆకాంక్షలు నెరవేరుస్తున్నాం. ఇదే నిజమైన తెలంగాణ స్ఫూర్తి అని పేర్కొన్నారు.నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో వచ్చిన తెలంగాణలో ప్రతి పౌరుడికి న్యాయం జరగాలన్నదే మా లక్ష్యం. తెలంగాణ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ పాత్ర చరిత్రలో నిలిచిపోతుంది. రాష్ట్ర ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చీకటి కార్తీక్, డిప్యూటీ మేయర్ లలిత కుమారి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. ప్రసాద్ బాబు, రాష్ట్ర సీనియర్ నాయకులు ఆళ్ల మురళి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంద హనుమంత్, అధికార ప్రతినిధి వై. శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీఏసీఎస్‌లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు




కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని నంద తండా గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ కొత్తగూడెం కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వ్యవసాయంలో, ఫామ్ ఆయిల్ రంగంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశంలోనే ముందంజలో ఉందని తెలిపారు. వరి ధాన్యం సేకరణలో, మొక్కజొన్న సేకరణలో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

తొలి దశ, మలి దశ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి స్ఫూర్తితో మనమందరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టాలని, అందుకు అందరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ ఉపాధ్యక్షుడు కూచిపూడి జగన్నాథ రావు, డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాసరావు, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# గూడెంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**- పలుచోట్ల జెండా ఆవిష్కరించిన కాపు కృష్ణ**

**- కాంగ్రెస్ 420 హామీలతో మోసం చేసిందని టీబీజీకేఎస్ నేతల విమర్శ**



**కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి)**బీఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఆవిష్కరించారు.టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్లు గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీవీకే ఫైవ్ షాఫ్ట్, ఆనంద ఖని జంక్షన్ ఆఫ్ లోడింగ్ వద్ద, రామవరం టీబీజీకేఎస్ ఆఫీస్, కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ ఆఫీసుల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. అనంతరం హెడ్ ఆఫీస్ ముందు గల తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయం, దోపిడీపై కేసీఆర్ ఉద్యమం ప్రారంభించారని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి 14 ఏళ్లు పోరాడి రాష్ట్రాన్ని సాధించారన్నారు. అనంతరం పదేళ్ల పాలనలో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని, సింగరేణి కార్మికులకు అనేక హక్కులు, సంక్షేమం అందించారని కొనియాడారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు, 420 అసత్యపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కేసీఆర్ కన్న కలల తెలంగాణను విచ్ఛిన్నం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అసహనంతో ఉన్నారని, వచ్చేది గులాబీ జెండా, బీఆర్ఎస్ ప్రభుత్వమే, టీబీజీకేఎస్ యూనియనే అని ధీమా వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో సీసీఎం మహేందర్, పిట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూరజ్, ఆంజనేయులు, సూర్యనారాయణ, జయపాల్, రాంబాబు, అరుణ్, బొట్ల స్వామి, అమరేందర్, హైమద్, బాలాజీ, గడప రాజేష్, సంతోష్, రంజిత్, దినేష్, విక్రమ్, రాజేష్, ఖాజా, పూర్ణ, షణ్ముఖ్, యాకుబ్ పాషా, నరేందర్, అమన్, షోయబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు**

**- రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు జీవీకే మనోహర్**



**కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని పురస్కరించుకొని మంగళవారం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం కొత్తగూడెం కార్పొరేటర్ కార్పొరేటర్ చెరుకు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో స్వీటీ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు, సీనియర్ న్యాయవాది, ఉమ్మడి ఖమ్మం జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు జీవీకే మనోహర్ మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులు, యువకుల బలిదానాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని పేర్కొన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం గత 12 సంవత్సరాలుగా కుటుంబ పాలనలతో, ఈరోజు వరకు అమలకు నోచుకోని ఆరు గ్యారెంటీలతో గద్దెనెక్కిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వం అబద్ధపు వాగ్దానాలతో అందలమెక్కిన నాయకులకు గట్టి బుద్ధి చెప్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం అధికారం చేపడుతుందని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ అన్ని వర్గాల ప్రజలకు, మరీ ముఖ్యంగా మహిళల అభివృద్ధికి సముచిత స్థానం కల్పిస్తూ బిజెపి ప్రభుత్వం ముందుకు వెళుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల సీనియర్ నాయకులు, బిజెపి కార్పొరేటర్ కంటెస్టెడ్ అభ్యర్థులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్

**- అభివృద్ధి చేస్తుంది కూడా కాంగ్రెస్**

**- టిపిసిసి సభ్యులు జే.బీ శౌరి**



**కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి సభ్యులు జిబి శౌరి జాతీయ జెండా ఘనంగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జే.బీ శౌరి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించి, పార్టీ కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ నెంబర్ ఆరిఫ్ ఖాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేష్, కే.నరసింహారావు, ఏలేటి వెంకటేశ్వర్లు, హరి సింగ్, పల్లి వేణు,నిరంజన్ రెడ్డి, చుంచుపల్లి మండల అధ్యక్షులు పెగడ బిక్షపతి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బానోత్ శ్రీధర్, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

# సత్యనారాయణపురంలో విషాదం..

**- ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు విజయ సారథి కన్నుమూత**

**- నాలుగు దశాబ్దాలుగా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు**

**- ఆపదలో అండగా నిలిచిన 'నడిచే దేవుడు'కి కన్నీటి వీడ్కోలు**

**- విజయ సారథి మరణం తీరని లోటు: గ్రామస్తుల ఆవేదన**



**చర్ల, జూన్ 02 (తెలంగాణ వాణి)** చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. గత 40 సంవత్సరాలుగా గ్రామీణ ప్రజలకు అంకితభావంతో వైద్య సేవలందించిన ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు వాడపల్లి విజయ సారథి మృతి చెందారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే సత్యనారాయణపురం గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. విజయ సారథి గత 4 దశాబ్దాలుగా గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణలో విశేష సేవలందించారు. ముఖ్యంగా నిరుపేదలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవాభావంతో వైద్యం అందించేవారు. రోగుల పరిస్థితిని అర్థం చేసుకుని మానవత్వంతో వ్యవహరించే ఆయనకు ప్రజల్లో అపారమైన గౌరవం ఉండేది. మారుమూల గ్రామాల్లో అర్హత కలిగిన వైద్యులు అందుబాటులో లేని రోజుల్లో విజయ సారథి ఎన్నో కుటుంబాలకు భరోసాగా నిలిచారు. అర్ధరాత్రి అయినా, వర్షం అయినా, అత్యవసర పరిస్థితుల్లోనూ వెంటనే స్పందించి వైద్య సహాయం అందించేవారు. ఆయన సకాలంలో అందించిన చికిత్సతో అనేక మంది ప్రాణాలు నిలబడ్డాయని గ్రామస్తులు గుర్తు చేసుకుంటున్నారు. వైద్యుడిగానే కాకుండా ప్రతి కుటుంబ సభ్యుడిలా ప్రజలతో మమేకమైన విజయ సారథి ప్రాంత ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. అందుకే ఆయనను స్థానికులు ప్రేమగా "నడిచే దేవుడు"గా పిలుచుకునేవారు. "విజయ సారథి మరణం మా గ్రామానికి తీరని లోటు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆయన మాకు అందుబాటులో ఉండేవారు. ఆయన చేసిన సేవలను ఈ ప్రాంత ప్రజలు ఎన్నటికీ మరువలేరు" అని గ్రామ పెద్దలు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన పార్థివ దేహానికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. విజయ సారథి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని పలువురు ప్రార్థించారు.

# ఐటీడీఏలో అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**భద్రాచలం, జూన్ 2 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పోలీసు గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరుల స్తూపానికి నివాళులర్పించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటాలు, అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల సమగ్రాభివృద్ధి కోసం విద్య, వైద్యం, మౌలిక వసతులు, సాగు నీరు, తాగునీరు, స్వయం ఉపాధి తదితర రంగాల్లో ఐటీడీఏ విశేష కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలోని 306 గిరిజన విద్యాసంస్థల్లో 24,345 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, పదో తరగతిలో 90.88 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. గిరిజన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నాయని వెల్లడించారు. అలాగే ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో గిరిజన విద్యార్థులు ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కుటుంబాలకు వేలాది గృహాలు మంజూరు చేసినట్లు తెలిపారు. అటవీ హక్కుల చట్టం అమలు, నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, యువతకు ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవల విస్తరణలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. భద్రాచలం గిరిజన మ్యూజియం, భద్రగిరి మార్ట్ వంటి వినూత్న కార్యక్రమాలు గిరిజన సంస్కృతి పరిరక్షణతో పాటు ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నాయని తెలిపారు. గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ కల్పించడంతో మహిళా సంఘాలు, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి చందన, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

తెలంగాణ వాణి


# అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అజయ్ కుమార్




కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి) కొత్తగూడెం మూడవ అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు కు సాధారణ బదిలీలలో భాగంగా కొట్టే అజయ్ కుమార్ కొత్తగూడెం లో మంగళవారం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసెక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించారు. గతంలో వీరు బెల్లంపల్లి బాధ్యతలు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. కొత్తగూడెం మొదటి, రెండవ అదనపు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులకు నర్సింగోజు అనిల్ కుమార్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా బాధ్యతలు స్వీకరించిన విషయం పాఠకులకు విదితమే.

# కొత్తగూడెం ఏరియాలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




కొత్తగూడెం సింగరేణి, జూన్ 02 (తెలంగాణ వాణి) కొత్తగూడెం ఏరియాలో 12వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం జిఎం ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ సెంటర్ లో గల అమరవీరుల స్థూపనికి,



ప్రొ.జయశంకర్ గ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే అమరవీరుల స్తూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అదే విధంగా ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని, తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ... ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 12 సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అన్నారు. అలాగే ప్రగతివనం నందు ఏర్పాటు చేసిన జీవీటీసీ ,మార్స్ , ఎస్ ఎస్ ఎస్ కమ్యూనికేషన్ సెల్ , మెడికల్, ఎస్బిఐ, యూనియన్ బ్యాంక్ స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా రుద్రంపూర్ ప్రగతివనంలొ వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను అలాగే కొత్తగూడెం ఏరియా ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన రాసపల్లి మురళికుమార్, ఎంవీ డ్రైవర్, ఆర్ సి హెచ్ పి ని సన్మానించడం జరిగింది . అలాగే కార్పొరేట్ ఫంక్షన్ నందు కొత్తగూడెం ఏరియా నుండి ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జి. లక్ష్మీనారాయణ హెచ్ ఓ ఎం, వికె కోల్ మైన్ ని సంస్థ చైర్మన్ చే సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవా ప్రెసిడెంట్ జి. మధురవాణి షాలేం రాజు, కన్వీనర్, ప్రెసిడెంట్ సీఎంఓయ్, పిఓ వికేసిఎం ఎంవి నరసింహారావు , ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వి. మల్లికార్జున్ రావు , ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ , సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్ ,ఏజిఎం (సివిల్ ) రామకృష్ణ , ఫైనాన్స్ (ఏజిఎం) బిబత్స , ఏజెంట్ పివికే రామ్ బరోస్ మెహతో, , సీనియర్ ఎస్టేట్ ఆఫీసర్ బి.తౌరియా , పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి , ఏరియా సెక్యూరిటి అఫిసర్ అభిలాష్ , ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ కే. సౌజన్య , ఐఎన్ టియుసి ఫిట్ సెక్రటరీ సిహెచ్. సాగర్ , ఇతర అధికారులు ,యూనియన్ నాయకులు, మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ రోహిత్ రాజు**



భద్రాద్రి బ్యూరో, జూన్ 02 (తెలంగాణ వాణి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగే ఎస్పీ రోహిత్ రాజు ప్రజలకు, పోలీసు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీస్ అధికారుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించి జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఎంతో మంది మహనీయుల త్యాగాల ప్రతిరూపం అని వారి పోరాటాల, ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, పోలీసులు క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని,సంఘ విద్రోహ శక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని అదేవిధంగా సామాన్య ప్రజలకు న్యాయం చేకూరే విధంగా సహకరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పతకాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇన్స్పెక్టర్ రాజు వర్మ చర్ల పోలీస్ స్టేషన్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్స్ బి.రవి ఇరువురికి శౌర్య పతకాలు వచ్చిన సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జిల్లాలో కఠిన, ఉత్తమ సేవ, సేవ పతకాలు పొందిన వారికి కూడా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సబ్ డివిజనల్ డిఎస్పి ఆదినారాయణ, డిసిఆర్బి డీఎస్పీ మల్లేష్ స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యు, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీసు కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాపు కృష్ణ, కాపు సీతాలక్ష్మి**




కొత్తగూడెం సింగరేణి, జూన్ 02 (తెలంగాణ వాణి) టీబీజీకేఎస్, బిఆర్ఎస్ ల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలలో టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పాల్గొనడం జరిగింది. పివికే ఫైవ్ షాఫ్ట్, ఆనంద ఖని జంక్షన్ ఆఫ్ లోడింగ్ దగ్గర రామవరం టిబిజికేఎస్ ఆఫీస్, కార్పొరేట్ ఏరియా టీబీజీకేఎస్ ఆఫీసులలో జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం హెడ్ ఆఫీస్ ముందు గల తెలంగాణ తల్లి విగ్రహనికి, ప్రగతి మైదానంలోని అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి పూలు సమర్పించి నివాళులర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ.. సమైక్య రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని అణిచివేతను నీళ్లు నిధులు నియామకాల దోపిడి పై నాడు కేసీఆర్ ఉద్యమం ప్రారంభించారని చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధనే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి 14 ఏళ్లపాటు కొట్లాడి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. అనంతరం పదేళ్లపాటు అధికారం చేపట్టి తెలంగాణ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని సింగరేణి కార్మికులకు అనేక హక్కులు సంక్షేమాన్ని అందించారని కొనియాడారు. అనంతరం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీలు 420 అసత్యపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి కేసీఆర్ కన్నా కలల తెలంగాణను విచ్ఛిన్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలనపట్ల అసహనంతో ఉన్నారని, వచ్చేది గులాబీ జెండా బిఆర్ఎస్ ప్రభుత్వమే టీబీజీకేఎస్ యూనియన్ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో సీ సీ ఏమ్ మహేందర్, పిట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూరజ్, ఆంజనేయులు, సూర్యనారాయణ, జయపాల్,రాంబాబు,అరుణ్,బొట్ల స్వామి,అమరేందర్,హైమద్,,బాలాజీ, గడపరాజేష్, సంతోష్, రంజిత్,దినేష్, విక్రమ్,రాజేష్,ఖాజా, పూర్ణ, షణ్ముఖ్,యాకుబ్ పాషా, నరేందర్,అమన్, షోయబ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ చరిత్రలో కేసీఆర్ పేరు మరపురానిది

**- మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్**





పాల్వంచ, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేరు మరువరానిదని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావులు పేర్కొన్నారు. మంగళవారం వనమా ఆధ్వర్యంలో నవభారత్ సెంటర్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణను అహింసా మార్గంలో ఉద్యమాలు చేసి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణను సాధించిన మహాత్మా గాంధీ కేసీఆర్ మాత్రమేనన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఘనంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు. ఈ సందర్భంగా భారీ ర్యాలీలు నిర్వహిస్తూ పలుచోట్ల జెండా ఆవిష్కరణలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులుపెద్ద ఎత్తున తరలివచ్చారు. పలు ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో వాడు మాట్లాడుతూ కాంగ్రెస్ ను గద్దె దింపి కేసీఆర్ ను మరల సీఎంను చేసేదాకా బిఆర్ఎస్ శ్రేణులు మీలేటెడ్ ఉద్యమాలు చేయాలన్నారు. తెలంగాణ కోసం అసువులు బాసిన అమరవీరులకు లాల్ సలాం తెలిపారు.కేసీఆర్ దూరదృష్టి, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేడు దేశానికి ఆదర్శంగా నిలిచిందిని వనమా రాఘవేందర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జి వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వద్దిరాజు రవిచంద్ర మార్గదర్శకత్వంలో వనమా రాఘవేందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వనమా రాఘవేందర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి అచంచల నాయకత్వం వహించిన కెసిఆర్ త్యాగం, దీక్ష, దూరదృష్టి కారణంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రతి కార్యకర్త, ప్రతి కుటుంబం చేసిన త్యాగాలను ఎప్పటికీ మరువలేమని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అనేది కోట్లాది ప్రజల ఆకాంక్షలు, వేలాది మంది ఉద్యమకారుల పోరాటాలు, వందలాది మంది అమరవీరుల త్యాగాల ఫలితమని అన్నారు. తెలంగాణ సాధనలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, కనగాల బాలకృష్ణ, 38 వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్, 39 వ డివిజన్ కార్పొరేటర్ గోవాడ గుణచరిత్, 32 వ డివిజన్ కార్పొరేటర్ గుగులోత్ రాంబాబు, పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు పూసల విశ్వనాథం, పార్టీ పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, ఉర్దుగా మాజీ చైర్మన్ అన్వర్ పాషా, జానీ, పార్టీ పాత పాల్వంచ ఇంచార్జ్ ముత్యాల ప్రవీణ్, బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, ఆనంద్, వీరన్న, అక్బర్, శంకర్, వెంకటేష్, అఖిల్, ఉపేందర్, జగన్, సేవియా, శ్రీను, దగ్గు సత్యనారాయణ, సత్యం, సాయి, మోహన్, చింతల చెరువు దుర్గాప్రసాద్, పత్తిపాటి శీను, హర్ష, నాయుడు, అలివేలు, కంచర్ల రామారావు, వీర్రాజు, వాసుమల్ల గౌతం, సాయి, యాదయ్య, ముత్యాల వంశీ, ఫెరోజ్, కుంపటి శివ, వెంకటేశ్వరరావు, సుధాకర్, పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**- ఇందిరమ్మ ఇళ్లు, బ్యాంకు లింకేజీ చెక్కులు పంపిణీ**





**భద్రాద్రి బ్యూరో, జూన్ 02 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవ వేడుకలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు.తొలుత తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించిన మంత్రి, అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ, అమరవీరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ నేడు అన్ని రంగాల్లో దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' పేరిట 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు.

## పథకాల పంపిణీ

రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జూలూరుపాడు మండలానికి చెందిన యెల్లంకి కలావతి, కేలోత్ బాలూ, బడావత్ లలిత, చిమట వెంకట నరసమ్మలకు మంజూరు పత్రాలను మంత్రి అందజేశారు. 478 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాల కింద రూ.51.06 కోట్ల చెక్కులు, వ్యవసాయ ఉత్పత్తిదారుల సంఘాలకు రూ.59.53 లక్షల ఆర్థిక సహాయ చెక్కులను పంపిణీ చేశారు.

## అభివృద్ధి వివరాలు

రైతు రుణమాఫీ కింద జిల్లాలో 63,614 మంది రైతులకు రూ.455.33 కోట్లు, రైతు భరోసా కింద 2,07,391 మంది రైతులకు రూ.1044.39 కోట్లు నేరుగా ఖాతాల్లో జమ చేశామన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో 1,57,574 ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించనున్నట్లు చెప్పారు. గృహజ్యోతి పథకం కింద 1,84,541 మందికి ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం ద్వారా 5 కోట్ల 36 వేల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామన్నారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే కళాప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ప్రగతి ప్రదర్శన స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అంతకుముందు కలెక్టర్ అంకిత్ ఐడీఓసీ కార్యాలయం, క్యాంపు కార్యాలయం, జిల్లా పరిషత్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, డీఎఫ్ఓ కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్లు వేణుగోపాల్, విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి, ఆర్డీవో మధు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**- ప్రకాశం స్టేడియంలో జాతీయ పతాకావిష్కరణ చేసిన డైరెక్టర్ వెంకటేశ్వర్లు - ఉత్తమ ఉద్యోగులకు సన్మానం, సాంస్కృతిక కార్యక్రమాలు**









**కొత్తగూడెం సింగరేణి, జూన్ 02 (తెలంగాణ వాణి)** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ప్రాజెక్ట్స్ మరియు ప్లానింగ్ కే.వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎస్ అండ్ పీసీ సిబ్బంది, స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకురాగా, డైరెక్టర్ వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం, తెలంగాణ గీతం ఆలపించారు. అంతకుముందు సింగరేణి ప్రధాన కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ప్రకాశం స్టేడియం నుంచి కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ వద్ద గల తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు 'తెలంగాణ రన్' నిర్వహించి అమరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర సాధన ఉద్యమంలో సింగరేణి కార్మికులు కూడా తమ వంతు బాధ్యత నిర్వహించారని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయం, పారిశ్రామికం, విద్య, వైద్యం, విద్యుత్ ఉత్పత్తి వంటి రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, ఈ అభివృద్ధిలో సింగరేణి పాత్ర కీలకమని పేర్కొన్నారు. 137 ఏళ్ల చరిత్ర కలిగిన సింగరేణి రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తోందని, దేశ బొగ్గు ఉత్పత్తిలో 7.5 శాతం వాటా కలిగి ఉందన్నారు. సింగరేణి ఇప్పుడు కేవలం బొగ్గు సంస్థగానే కాకుండా విద్యుత్ ఉత్పత్తి, సౌరశక్తి, పవనశక్తి, అరుదైన ఖనిజాల అన్వేషణ వంటి రంగాల్లో విస్తరిస్తోందని తెలిపారు. 500 మెగావాట్ల సౌరశక్తి ప్రాజెక్టులు ప్రణాళికలో ఉన్నాయని, రాజస్థాన్‌లో 1.5 గిగావాట్ల సౌర పార్కు ఏర్పాటుకు ఒప్పందం కుదుర్చుకున్నామని, 2047 నాటికి 25 గిగావాట్ల పునరుత్పాదక శక్తి లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. ఉత్పత్తి పెంపు కోసం తొమ్మిది కొత్త బొగ్గు గని ప్రాజెక్టులను ప్రతిపాదించామని, రామగుండం బొగ్గు గని ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతి లభించిందని తెలిపారు. ఒడిశాలోని నైని బొగ్గు బ్లాక్‌లో ఉత్పత్తి ప్రారంభమైందని, లిథియం, రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, కాపర్ వంటి కీలక ఖనిజాల అన్వేషణలో కూడా ప్రవేశిస్తున్నామని పేర్కొన్నారు. కోల్ గ్యాసిఫికేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

### ఉత్తమ ఉద్యోగుల సన్మానం.

ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను ఛేదించడంలో విశేష కృషి చేసిన పి.మహేష్ కుమార్, దార్ల సంతోష్ కుమార్, బి.మోహన్ దాస్, కప్పాల ప్రసాద్, జంగేటి సమ్మయ్య, టి.రామ్ మోహన్, బైరి రమేష్, సీహెచ్.బాలరాజు, కే.రాజయ్య, ఆర్.శ్రీనివాస్, లకావత్ అశోక్, జి.లక్ష్మి నారాయణ, భూక్యా రాంబాబు, పి.మురళీ కృష్ణ, ముకుంద సత్యనారాయణ, ఎన్.కుమార స్వామి తదితర 16 మంది ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా సన్మానించారు. అనంతరం సింగరేణి నర్సింగ్ కళాశాల, సింగరేణి పాఠశాల విద్యార్థులు, సింగరేణి సేవా మహిళలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. జీఎం పర్సనల్ ఐఆర్ పీఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం.తిరుమల రావు, ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, ఐఎన్‌టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజన్, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ టి.లక్ష్మీపతి గౌడ్, జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ సీఎస్‌ఆర్ కే.అజయ్ కుమార్, వివిధ శాఖల జనరల్ మేనేజర్లు, అధిపతులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపానికి నివాళులు







రామకృష్ణాపూర్, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రామాలయం చౌరస్తా ఏరియాలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద, స్థూప నిర్మాణ కర్తలు రామాలయం యూత్ ఆర్గనైజేషన్ సొసైటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపానికి పూలమాలలు, క్యాండిల్స్ వెలిగించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామాలయం యూత్ ఆర్గనైజేషన్ జనరల్ సెక్రెటరీ దండు సదానందం మాట్లాడుతూ.. తెలంగాణ స్వరాష్ట్రం కోసం ఎంతోమంది ఆత్మ బలిదానాలు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ఆనాడు ఉన్న ఉద్యమ సమయంలో రామాలయం ఆధ్వర్యంలో మొదటిగా, "జై తెలంగాణ" నినాదంతో రైళ్లకు బస్సులకు, ఆటోలు కార్లకు, బైకులకు స్టిక్కర్లు వేసి ఉద్యమం ప్రారంభించి, అమరవీరుల స్థూపం నిర్మాణం చేసేందుకు స్థానిక ప్రజలు సహకారంతో విరాళాల సేకరించడం తోపాటు ఆ డబ్బులు సరిపోక వంటలు మార్పులు చేసి తెలంగాణ అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేసి ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందని, ఈ ప్రాంతంలో అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయడంతో అనేక ఉద్యమాలు ఇక్కడి నుంచి ప్రారంభమై ఈ ప్రాంతానికి మంచి గుర్తింపు వచ్చిందని గుర్తు చేశారు. ఆనాటి ఉద్యమం కోసం పాటుపడిన ప్రతి ఒక్క తెలంగాణ ఉద్యమకారులకు ప్రత్యేక ఉద్యమాభి వందనాలు తెలిపారు. స్వరాష్ట్రం సాధించినప్పటికీ నీళ్లు, నిధులు నియామకాలు తెలంగాణ రాష్ట్రానికి అందలేదని, ఇప్పటికి తెలంగాణ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య వెంటాడుతుందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప నిరుద్యోగుల బతుకులు మాత్రం మారడం మారడం లేదని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడున్న ప్రభుత్వం నిరుద్యోగుల కోసం నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమ సమయంలో పోరాటం చేసిన అమరులకు తుమ్మలకు ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు. ఈ ప్రాంతానికి నియోజకవర్గ ఎమ్మెల్యేగా, కార్మిక శాఖ మంత్రిగా ఉన్న వివేక్ వెంకటస్వామి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామాలయం యూత్ సభ్యులు జాడి శ్రీనివాస్, కంది మహేందర్, గుజ్జ కిరణ్ కుమార్, జకినబోయిన కుమార్, గుత్తుల మహేష్, సీపీఐ నాయకులు మిట్టపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రజల ఆరాధ్య దైవం సోనియా గాంధీ

**- డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల - కొత్వాల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**





పాల్వంచ, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ, ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించి, ఇచ్చిన అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, యూపిఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ యావత్ తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్య దైవం అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్వాల నాయకత్వంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పాల్వంచ అయ్యప్పనగర్ లోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో కొత్వాల జాతీయపతాకాన్ని ఎగురవేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం ఇవ్వడం వలన కాంగ్రెస్ పార్టీకి ఒక ప్రాంతం నుండి నష్టం జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణా రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియమ్మకు తెలంగాణా ప్రజలు రుణపడి ఉన్నారన్నారు.

తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నదని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పెద్దమతల్లి గుడి మాజీ చైర్మన్ మహీపతి రామలింగం, కిన్నెరసాని ఉప సర్పంచ్ ఇంద్రజ, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేటర్లు కాల్వ భాస్కరరావు, దంతేబోయిన నరేష్, సీరపు సుగుణ, మాలంపాటి భవిత, నూకల సరిత, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, భూక్యా కిషన్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, ఎస్విఆర్కే ఆచార్యులు, వాసుమల్ల సుందర్ రావు, కాపర్తి వెంకటాచారి, కాపా శ్రీనివాసరావు, వాళపల్లి రాంబాబు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, లక్ష్మణ్, షేక్ బాషా, కటుకూరి శేఖర్, బూసి శ్రీను, విక్రమ్, మల్లికార్జున్, శంకర్, బాబూ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ల రక్షణకు చట్టం అమలు

**- రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఫెడరేషన్**





**కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్, 2026 అమలుకు 02 జూన్ 2026 తేదీని అధికారికంగా ప్రకటించి, అదే రోజు నుండి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం పట్ల తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదుల తరఫున ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ హర్షం వ్యక్తం చేసింది.న్యాయవాదుల గౌరవం, స్వాతంత్ర్యం, భద్రతలను పరిరక్షించేందుకు ఈ చట్టం ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది.ఈ చట్ట సాధన కోసం తెలంగాణ రాష్ట్ర న్యాయవాద సమాజం ఎన్నో సంవత్సరాలుగా ఐక్యంగా పోరాడిందని వివరించింది. వారి ఆకాంక్షలు సాకారమయ్యాయని తెలిపింది..ఈ సందర్భంగా న్యాయవాదుల దీర్ఘకాలిక డిమాండ్‌ను సానుకూలంగా పరిగణించి, ఈ చారిత్రాత్మక చట్టం అమలుకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ఫెడరేషన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తోంది.అలాగే ఈ చట్ట రూపకల్పన, ఆమోద ప్రక్రియలో విశేష కృషి చేసిన ఐటీ,పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపింది. శాసనసభలో బిల్లును ఆమోదింపజేయడంలో చురుకైన పాత్ర పోషించిన దేవరకద్ర శాసనసభ్యుడు, న్యాయవాది జి. మధుసూదన్ రెడ్డిని ఫెడరేషన్ ప్రత్యేకంగా అభినందిస్తోంది.వృత్తి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన న్యాయవాదులకు ఫెడరేషన్ ఘన నివాళులు అర్పిస్తోంది. వారి త్యాగాలు న్యాయవాదుల రక్షణ కోసం చట్టబద్ధమైన పరిరక్షణ అవసరాన్ని సమాజానికి చాటి చెప్పాయని పేర్కొంది. అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతూ, న్యాయవాదుల హక్కులు, గౌరవం, భద్రతలను మరింత బలోపేతం చేస్తుందని ఫెడరేషన్ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## అమరవీరుల త్యాగాల పునాదులపైనే
# నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**- స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర చిరస్మరణీయం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**




కొత్తగూడెం, జూన్ 02 (తెలంగాణ వాణి) తెలంగాణ సాయుధ, స్వరాష్ట్ర పోరాటాలలో కమ్యూనిస్టుల పాత్ర అనన్యమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సాబీర్ పాషా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం జరిగిన సదస్సులో తెలంగాణ సాయుధ పోరాటంలో, స్వరాష్ట్ర సాధన పోరాటంలో మృతిచెందిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నాడు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన వీరోచిత తెలంగాణ సాయుధ




పోరాట చరిత్రను నేటి తరం ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అమరవీరుల త్యాగాల పునాదులపైనే నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం జరిగిందని, మలిదశ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కమ్యూనిస్టుల పాత్ర చిరస్మరణీయమని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రజల గొంతుకగా నిలిచామని గుర్తుచేశారు. అమరుల ఆశయ సాధన కోసం ప్రజాసంఘాలు ఐక్యంగా ఉద్యమించాలని, ప్రజా సంక్షేమం, హక్కుల రక్షణ కోసమే సిపిఐ నిరంతర పోరాటాలు సాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాస రావు, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు కొమారి హన్మంతరావు, నేరెళ్ల రమేష్, కె రత్నకుమారి, మునిగడప పద్మ, మునిగడప వెంకటేశ్వర్లు, జక్కుల రాములు, నాయకులు, కార్పొరేటర్లు ఎండి యూసుఫ్, షాహీన్, ధనలక్ష్మి, శాంతిప్రియ, ఎమ్ హరిత,నామా కీర్తి, పడాల ఆకాంక్ష, అన్నపూర్ణ, శ్యామల, బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, దాసరి శ్రీనివాస్, కూరపాటి సుధాకర్, దుర్గ, సత్యనారాయణాచారి, గడ్డం ప్రభాకర్, కైసర్, రాకేష్, ఖయూమ్, జహీర్, సతీష్, భవాని ప్రసాద్, భూక్యా శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. లిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోలి : కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తొలిదశ, మలిదశ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో, సాయుధ పోరాటంలోనూ కమ్యూనిస్టుల పాత్ర చిరస్మరణీయంగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రజల సంక్షేమ, అభివృద్ధికోసం స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చేస్తున్న కృషికి ప్రతిఒక్కరు సహకారం అందించాలని కోరారు.

# 'హయగ్రీవ' మూవీ రివ్యూ!



కన్నడలో 'ధన్వీర' కథానాయకుడిగా నటించిన సినిమానే 'హయగ్రీవ'. రఘు కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా, ఫిబ్రవరి 26వ తేదీన థియేటర్లకు వచ్చింది. క్రైమ్ థ్రిల్లర్ జోనర్లో రూపొందిన ఈ సినిమాలో కథానాయికగా సంజనా ఆనంద్ నటించింది. ఈ ఏడాది ఫిబ్రవరి 27వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, మే 22వ తేదీ నుంచి 'అమెజాన్ ప్రైమ్'లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం ఈ సినిమా కన్నడలో మాత్రమే అందుబాటులో ఉంది. బెంగుళూర్ లో క్రైమ్ బ్రాంచ్ కి సంబంధించిన పోలీస్ ఆఫీసర్ గా అర్జున్ హయగ్రీవ (ధన్వీర) పనిచేస్తుంటాడు. ఆయన భార్య ఐశ్వర్య ( సంజనా ఆనంద్) ఒక కార్పొరేట్ హాస్పిటల్లో డాక్టర్ గా ఉంటుంది. పెళ్లి తరువాత అర్జున్ హయగ్రీవ మరింత బిజీ అవుతాడు. సిటీలో వరుస హత్యలు జరుగుతూ ఉంటాయి. శవాలు లభిస్తున్న తీరు పోలీసులను సైతం కంగారు పెడుతూ ఉంటుంది. మనిషి దేహానికి మృగాల .. జంతువుల 'తల'ను అమర్చడం చూసి ప్రజలు భయభ్రాంతులకు గురవుతుంటారు. హంతకుడు ఒక సైకో. అతను ఒక్కడే ఈ హత్యలను చేస్తున్నాడనే విషయం హయగ్రీవకి నిర్ధారణ అవుతుంది. హంతకుడికి వైద్య శాస్త్రంపై మంచి అవగాహన ఉందనే విషయం అర్థమవుతుంది. అయితే అతను ఎందుకు ఈ హత్యలను చేస్తున్నాడు? మనిషి తలను తీసేసి, జంతువుల తలలను ఎందుకు పెడుతున్నాడు? అనేది హయగ్రీవకి అర్థం కాదు. ఎలాంటి ఆధారాలు లభించకపోయినా, ఆ సైకో కిల్లర్ గురించి గాలించడం మొదలుపెడతాడు. అసలు ఆ సైకో కిల్లర్ ఎలా ఉంటాడు? హత్యలు చేయడానికి ఎవరిని ఎలా ఎంచుకుంటున్నాడు? శరీరం నుంచి తలను వేరు చేసి .. జంతువుల 'తల'ను తగిలించే ఈ కార్యక్రమాన్ని అతను ఎక్కడ చేస్తున్నాడు? అనే విషయాన్ని కనుక్కోవడానికి హయగ్రీవ ఒక ప్లాన్ చేస్తాడు. అదేమిటి? తన కోసం హయగ్రీవ తీవ్రంగా గాలిస్తున్నాడని తెలుసుకున్న ఆ సైకో ఏం చేస్తాడు? అసలు అతను ఇదంతా ఎందుకు చేస్తున్నాడు? అనే ఆసక్తికరమైన అంశాలతో కూడుకున్న కథ ఇది. పిల్లలు ఎదుగుతున్నప్పుడే వాళ్ల ప్రవర్తనను తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలి. ఏ విషయాన్ని వాళ్లు ఎలా తీసుకుంటున్నారు? ఎలా ఆలోచిస్తున్నారు? అనేది పరిశీలన చేస్తూ ఉండాలి. లేదంటే ఇతరులకంటే తేడాగా తాము ఆలోచన చేస్తున్నామనే విషయం మరిచిపోయి, తాము నమ్మినదే చేస్తూ సైకోలుగా మారిపోతారు. అలాంటి ఒక సైకో కిల్లర్ చుట్టూ తిరిగే కథ ఇది. అతణ్ణి పట్టుకోవడానికి పరిగెత్తే ఒక పోలీస్ ఆఫీసర్ కథ ఇది. ధైర్యవంతుడైన ఒక సిన్సియర్ పోలీస్ ఆఫీసర్ .. భయమనేది తెలియని ఒక 'సైకో పాత్' చుట్టూ దర్శకుడు ఈ కథను అల్లుకుంటూ వెళ్లాడు. సైకోలు ఎలాంటి ప్రత్యేకతలతో కనిపించరు. చాలా సాధారణంగా కనిపిస్తూనే, దారుణాలకు పాల్పడుతూ ఉంటారు. అందువలన వాళ్లను గుర్తించడానికీ .. పట్టుకోవడానికి పోలీసులు నానా అవస్థలు పడుతుంటారు. ఈ కథ కూడా అదే పద్ధతిలో నడుస్తుంది. ఇక ఒక వ్యక్తి సైకోగా మారిపోవడానికి వెనుక ఒక బలమైన కారణం ఉంటుంది. అలాంటి ఒక కారణం ఈ సినిమాలో ఫ్లాష్ బ్యాక్ గా వస్తుంది. కారణంగా అంత బలంగా లేని ఈ ఎపిసోడ్, ఓ మాదిరిగా అనిపిస్తుంది. ఇక సైకో ఎటాక్ చేయడం .. హత్యలు చేయడం వంటి సన్నివేశాలు పరమ రొటీన్ గా అనిపిస్తాయి. పోస్టుమార్టం టేబుల్ పై శవాలను .. తలలేని మొండాలను క్లోజప్ లో చూపించడం కాస్త ఇబ్బంది పెడుతుంది. ఇలాంటి కథల్లో అసలు ఈ హత్యలు ఎవరు చేస్తున్నారనేది దర్శకుడు రివీల్ చేసేవరకూ ఆడియన్స్ కి తెలియకూడదు. కానీ దర్శకుడు ముందుగానే చూపించిన ఒక్క సీన్ వలన ఆ ఇంపాక్ట్ పోయిందని అనిపిస్తుంది. ఒక రకంగా అది స్క్రీన్ ప్లే లోని లోపంగానే చెప్పుకోవాలి. ఆయా పాత్రలను ఆడియన్స్ అనుమానించేలా ఆ పాత్రలతో ఒక చిన్న 'లుక్' ఇప్పించడం సిల్లీగా అనిపిస్తుంది. కథ పాతదే .. కథనం కూడా పాత పద్ధతిని ఫాలో అయిందే. పోలీస్ ఇన్వెస్టిగేషన్ కి సంబంధించిన హడావిడి లేకుండా తాపీగా నడవడమే ఈ కథలోని లోపాలలో ముఖ్యమైనదిగా చెప్పుకోవాలి. ప్రీ క్లైమాక్స్ .. క్లైమాక్స్ సమయాలలోను కథనం వేగాన్ని పుంజుకోలేదు. కథను పురాణాలతో లింక్ చేసిన తీరు కొత్తగా అనిపిస్తుంది గానీ .. దానిని కనెక్ట్ చేయలేకపోయారు. ధన్వీర నటన బాగానే ఉంది. సంజనా ఆనంద్ చేయడానికేమీ లేదు. సైకో పాత్రను పోషించిన ఆర్టిస్ట్ నటన ఫరవాలేదు. మిగతా పాత్రలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. గిరీశ్ గౌడా ఫొటోగ్రఫీ బాగుంది. జుదా శాండీ సంగీతం ఓ మాదిరిగా అనిపిస్తుంది. ప్రకాశ్ ఎడిటింగ్ ఫరవాలేదు. ఒక సైకో .. అతణ్ణి ప్రభావితం చేసే ఒక ఫ్లాష్ బ్యాక్ .. ఆ సైకోను పట్టుకోవడానికి పోలీస్ ఆఫీసర్ డిజైన్ చేసే వ్యూహాలు .. చివరికి ఉచ్చులో పడేలా చేయడం .. వంటి కథలతో గతంలో చాలానే కథలు వచ్చాయి. ఆ కథలకు ఏ మాత్రం భిన్నంగా లేని సినిమా ఇది. రొటీన్ కథను రొటీన్ గానే చెప్పిన కంటెంట్ ఇది.

## హీరో విజయ్‌తో రిలేషన్ రూమర్స్..

### పరోక్షంగా కౌంటర్ ఇచ్చిన నటి త్రిష!



తమిళనాడు సీఎం, కోలీవుడ్ స్టార్ హీరో విజయ్‌తో నటి త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ వస్తున్న వార్తలు కొన్ని రోజులుగా సినీ, రాజకీయ రంగాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా తన వ్యక్తిగత విషయాలపై వచ్చే రూమర్లపై స్పందించని త్రిష, తాజాగా సోషల్ మీడియా వేదికగా పరోక్షంగా స్పందించారు. తన పెంపుడు కుక్క ఫొటోను షేర్ చేస్తూ.. "నా వ్యక్తిగత విషయాల్లో తలదూర్చడానికి దీన్ని మాత్రమే అనుమతిస్తాను" అంటూ ఆసక్తికరమైన క్యాప్షన్ పెట్టారు. నేరుగా ఎవరి పేరు ప్రస్తావించకపోయినప్పటికీ, తనపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారికి కౌంటర్‌గానే ఈ పోస్ట్ పెట్టారని అభిమానులు భావిస్తున్నారు.మరోవైపు, మే నెల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ త్రిష చేసిన "మ్యాజికల్ మే" పోస్ట్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ ఏడాది మే నెలను తలచుకున్నప్పుడల్లా తన ముఖంపై చిరునవ్వు వస్తూనే ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మే నెలలోనే త్రిష పుట్టినరోజు ఉండడం, అదే సమయంలో తన ఆప్తమిత్రుడు విజయ్ తమిళనాడు ఎన్నికల్లో ఘన విజయం సాధించి సీఎం కావడం విశేషం. దీనికి తోడు ఆమె నటించిన 'కరుప్పు' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ హిట్‌గా నిలిచి 348 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఈ వరుస విజయాల వల్లే ఆమె ఈ పోస్ట్ పెట్టారు.

## కృష్ణ ఫ్యాన్స్‌ను మెప్పిస్తున్న కుర్రాడి కటౌట్!

తెలుగు ఇండస్ట్రీ ఎప్పటికీ మరిచిపోలేని హీరో కృష్ణ. ఆయన చేసిన సినిమాలే కాదు .. సాహసోపేతమైన నిర్ణయాలు .. ప్రయోగాలు అలా మైలురాళ్లను సెట్ చేసి పెట్టాయి. ఆ ఫ్యామిలీ నుంచి వచ్చిన మహేశ్ బాబు మరో సూపర్ స్టార్ గా తన హవా కొనసాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో మహేశ్ బాబు అన్న రమేశ్ బాబు కొడుకు 'జయకృష్ణ' కూడా హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అవుతున్నాడు. 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ' RX 100' సినిమాతో ఒక భారీ హిట్ ఇచ్చిన అజయ్ భూపతి, ఆ తరువాత కూడా తన మార్క్ సినిమాలను ఆడియన్స్ కి పరిచయం చేశాడు. ఆయన దర్శకత్వం వహించిన 'శ్రీనివాస మంగాపురం' సినిమాతో జయకృష్ణ హీరోగా



పరిచయమవుతున్నాడు. యాక్షన్ తో కూడిన రొమాంటిక్ లవ్ స్టోరీ ఇది. రీసెంటుగా వదిలిన ఈ సినిమా 'గ్లింప్స్' చూసినవాళ్ల నుంచి జయకృష్ణకి మంచి మార్కులే పడుతున్నాయి. కటౌట్ కరెక్టుగానే ఉందని చెప్పుకుంటున్నారు. సైడ్ నుంచి అచ్చు రమేశ్ బాబులా కనిపిస్తున్న జయకృష్ణ, నటన పరంగా తనదైన ప్రత్యేకతను చాటుకుంటాడేమో చూడాలి. ఈ సినిమాతో రవీనా టాండన్ కూతురు 'రషా థడాని' హీరోయిన్ గా పరిచయమవుతోంది. బాలీవుడ్ బ్యూటీ అనిపించుకున్న రవీనాకి తెలుగులో 'బంగారు బుల్లోడు' .. 'రథసారధి' వంటి హిట్స్ ఉన్నాయి. ఇక ఇప్పటి యూత్ ను అలరించడానికి రషా థడాని సిద్ధమవుతోంది. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా, జులై 9వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాతో ఈ కొత్త జంట దూసుకుపోతుందేమో చూడాలి.

## నీ అందంతో సినిమాను ప్రమోట్ చెయ్..

### 'నేషనల్ క్రష్' నటికి కంగనా ఫన్నీ సలహా



బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ కంగనా రనౌత్ తన సహనటికి సరదాగా ఓ సలహా ఇచ్చారు. 'భారత్ భాగ్య విధాత' అనే తమ కొత్త సినిమా ప్రమోషన్‌లో భాగంగా, నటి గిరిజా ఓక్‌ను ఉద్దేశించి "నీ దాన్ని ఉపయోగించి మన సినిమాను ప్రమోట్ చెయ్యి" అంటూ చమత్కరించారు. ఇటీవల 'నేషనల్ క్రష్'గా సోషల్ మీడియాలో వైరల్ అయిన గిరిజా, ఆ ట్యాగ్‌పై తన అభిప్రాయం వ్యక్తం చేస్తున్న సమయంలో కంగనా ఈ వ్యాఖ్యలు చేశారు.'భారత్ భాగ్య విధాత' సినిమా ప్రమోషన్ కోసం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో గిరిజా ఓక్ సోషల్ మీడియా పాపులారిటీపై చర్చ జరిగింది. గతేడాది ఓ పాడ్‌కాస్ట్‌కు సంబంధించిన క్లిప్‌లో గిరిజా నీలం రంగు చీరలో కనిపించారు. ఆ వీడియో ఇంటర్నెట్‌లో విపరీతంగా వైరల్ అవ్వడంతో, నెటిజన్లు ఆమెను 'బ్లూ శారీ గర్ల్' అని, 'నేషనల్ క్రష్' అని పిలవడం ప్రారంభించారు. ఈ విషయం ప్రస్తావనకు రాగానే, కంగనా కూడా "ఆ బ్లూ శారీ సంగతేంటి? నేను కూడా విన్నాను" అని ఆసక్తిగా అడిగారు.తనకు వచ్చిన ఈ గుర్తింపుపై గిరిజా ఓక్ వినమ్రంగా స్పందించారు. "ఆ వీడియో ఎందుకు వైరల్ అయిందో నాకు అర్థం కాలేదు. అందులో ఎలాంటి లాజిక్ లేదు. చాలా మంది నా అందం గురించి కామెంట్లు చేశారు. కానీ, నా రూపం నా ఘనత కాదు. అది నా జన్యువుల వల్ల వచ్చింది. నా అందంలో నేను సంపాదించుకున్నది ఏమీ లేదు" అని ఆమె వివరించారు.గిరిజా సమాధానం విన్న కంగనా, "నువ్వు నా సినిమాలో ఉన్నందుకు చాలా సంతోషంగా ఉంది. దయచేసి నీ అందాన్ని ఉపయోగించి సినిమాను ప్రమోట్ చెయ్యి" అని నవ్వుతూ అన్నారు. దీనిపై గిరిజా స్పందిస్తూ, "దేనికైనా 'నేషనల్' అని గుర్తింపు రావాలంటే సర్టిఫికెట్ ఉండాలి. కంగనాకు జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం సబబే. కానీ నన్ను 'నేషనల్ క్రష్' అనడంలో ఎలాంటి ప్రామాణికత లేదు" అని స్పష్టం చేశారు.మనోజ్ తపాడియా దర్శకత్వం వహించిన 'భారత్ భాగ్య విధాత' చిత్రం జూన్ 12న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సినిమాలో కంగనా రనౌత్, గిరిజా ఓక్‌లతో పాటు స్మితా తాంబే, ఇషా డే, ప్రియా బెర్డే, ఆశా షెలార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ప్రేమకథలో కొత్త మలుపు



గాయని సునీత తనయుడు ఆకాష్ హీరోగా నటిస్తున్న చిత్రం 'కొత్త మలుపు'. శివవరప్రసాద్ కేశనకుర్తి దర్శకుడు. భైరవి అర్థ్యా కథానాయికగా నటిస్తున్నది. ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకురానుంది. మైత్రీ మూవీ మేకర్స్ రిలీజ్ చేస్తున్నది. సోమవారం ట్రైలర్‌ను ఆవిష్కరించారు. గ్రామీణ నేపథ్యంలో రూపొందిన ఈ సినిమాలో ప్రేమ, వినోదం, సస్పెన్స్ సమపాళ్లలో ఉంటాయని, నాయకానాయికలు బావామరదళ్లుగా కనిపిస్తారని దర్శకుడు తెలిపారు. తెరపై కోనసీమ అందాలను ఆవిష్కరిస్తూ చక్కటి వినోదంతో ఆకట్టుకుంటుందని నిర్మాత పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నటుడు భానుచందర్, గాయని సునీత, నిర్మాత సి.కల్యాణ్ తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ చిత్రానికి కెమెరా: సుమంత్ కాచర్ల, జవహర్ రెడ్డి, సంగీతం: యశ్వంత్‌నాగ్, దర్శకత్వం: శివ వరప్రసాద్ కేశనకుర్తి.

## దుష్టశిక్షణలో స్వయంభూ

నిఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'స్వయంభూ'. భరత్ కృష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్నారు. సోమవారం హీరో నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా స్పెషల్ వీడియోను విడుదల చేశారు. ఇందులో యుద్ధవీరుడి పాత్ర కోసం నిఖిల్ చేసిన కఠోర శ్రమను చూపించారు. ఈ సినిమా కోసం నిఖిల్ ప్రొఫెషనల్ ట్రెయినర్ల పర్యవేక్షణలో కత్తియుద్ధం, మార్షల్ ఆర్ట్స్ వంటి విద్యల్లో శిక్షణ తీసుకున్నారని మేకర్స్ తెలిపారు.వీడియో చివరలో చూపించిన విజువల్స్ ఆకట్టుకున్నాయి. వీటిలో యుద్ధ కవచం ధరించిన నిఖిల్ శత్రువులపై విరుచుకుపడటం, అగ్ని జ్వాలల మధ్య పోరాటాలు రోమాంఛితంగా అనిపించాయి. ఈ సినిమాలో నిఖిల్..చోళ యుద్ధ వీరుడి పాత్రలో కనిపించనున్నారని సమాచారం. ఓ సామాన్యుడు చారిత్రక పురుషుడిగా మారే వైనం కథలో ఆసక్తికర అంశమని చెబుతున్నారు. త్వరలో పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదలకానుంది. సంయుక్త, నభానటేష్ తదితరులు కీలక పాత్రల్ని పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, నిర్మాతలు: భువన్, శ్రీకర్, రచన-దర్శకత్వం: భరత్ కృష్ణమాచారి.



## తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఎస్వీ కృష్ణారెడ్డి

సకుటుంబ కథాచిత్రాల దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో వస్తున్న 43వ సినిమా 'వేదవ్యాస్'. కె.అచ్చిరెడ్డి సమర్పణలో కొమ్మూరి ప్రతాపరెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా పిడుగు విశ్వనాథ్ హీరోగా పరిచయం అవుతున్నారు. కొరియన్ నటి జూన్‌హ్యాంజీ, మంగోలియన్ నటుడు షరన్ బోల్డ్ సెగ్మెంట్ తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్నారు. సోమవారం ఎస్వీకృష్ణారెడ్డి 75వ పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్‌లో వేడుకలను నిర్వహించారు. ఇందులో భాగంగా 'వేదవ్యాస్' సినిమా మేకింగ్ వీడియోను లాంచ్ చేశారు. వీటితోపాటు 38 చిత్రాలకు సంగీత దర్శకత్వం వహించిన దర్శకుడిగా ఎస్వీ కృష్ణారెడ్డికి 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్' నుంచి వరల్డ్ రికార్డ్ గుర్తింపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్వీకృష్ణారెడ్డితో తమకున్న అనుబంధాన్ని కె.అచ్చిరెడ్డి గుర్తు చేసుకున్నారు. నిర్మాత కొమ్మూరి ప్రతాపరెడ్డి ఈ సినిమాలో భాగమైనందుకు సంతోషం వెలిబుచ్చారు.



Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com